

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సైకో జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. అక్రమ కేసులతో విపక్షాలను, ప్రజలను వేధిస్తున్నారు. దళితులను చంపేసి డోర్ డెలివరీ చేస్తున్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడంతో పాటు పెద్దఎత్తున సంక్షేమ పథకాలను తొలగించారు. ఏపీ ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ ఇస్తున్నా.. రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా. యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత నేను తీసుకుంటా... ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతా. తెలుగు జాతిని నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతా. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2496.5 కి.మీ.**

17-8-2023 నడిచిన దూరం: **10.2 కి.మీ.**

## సర్పంచ్‌లకు గత వైభవం కల్పిస్తా: చంద్రబాబు



- దసరా లోపు సర్పంచ్‌లకు తీపి కబురు
- తెలుగుదేశం ప్రభుత్వంతోనే సర్పంచ్‌లకు హక్కులు, గౌరవం
- విధులు, నిధుల కోసం సర్పంచ్‌లు అందరూ జగన్‌తో పోరాడాలి
- ముఖ్యమంత్రి అధికారాలు తగ్గిస్తే జగన్ ఊరుకుంటాడా?
- గ్రామ స్వయం పరిపాలనను జగన్ నిర్వీర్యం చేశాడు

గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని దుర్బుద్ధితో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ధ్వంసంచేసి గ్రామాలకు, గ్రామ ప్రజలకు తీరని అన్యాయం చేశారని తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా మండపేటలో పంచాయతీ రాజ్ వ్యవస్థ దుస్థితిపై నిర్వహించిన సమావేశంలో ఆయన జగన్‌రెడ్డి నిర్వాకంపై విపులంగా మాట్లాడారు.

"స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారాలున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలు పంచాయతీ రాజ్ వ్యవస్థలో చాలా కీలకం. ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి ఉన్నట్టే స్థానికంగా సర్పంచ్‌లకు కూడా రాజ్యాంగం

- మిగతా 2లో..

## భారీ ఇసుక దోపిడీపై ముఖ్యమంత్రి 24 గంటల్లో సమాధానం చెప్పాలి

- ఇసుక దోపిడీతో సంవత్సరానికి రూ.228 కోట్లు దోచుకుంటున్న కొత్తపేట ఎమ్మెల్యే
- జొన్నాడ ఇసుక రీచ్‌ని పరిశీలించిన చంద్రబాబు
- జేపీ వెంచర్స్ ముసుగులో జగన్ బృందం దోపిడీ



కోనసీమజిల్లా కొత్తపేట నియోజకవర్గం జొన్నాడలో తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారం నాడు ఇసుక ర్యాంప్‌ను పరిశీలించి ఇసుక దోపిడీపైనాన్ని విలేకరులకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక దోపిడీ ఏస్థాయిలో జరుగుతోందో చెప్పడానికి జొన్నాడ ఇసుక రీచే నిదర్శనం. రెడ్ హ్యాండెడ్‌గా ఇసుక దొంగలుదొరికారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాప్రతినిధుల ముసుగులో విచ్చలవిడిగా ఇసుక దోపిడీ జరుగుతోంది. కొండల్ని తలపించేలా ఇసుక గుట్టలు కనిపిస్తున్నాయి. తాడి నాగమోహన్ రెడ్డి.. ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి బినామీ. రోజుకి 400 లారీలు ఈరీచ్ నుంచి బయటకు వెళ్తున్నాయి. ఏ లారీకీ ఎలాంటి అనుమతులు లేవు. ఒక్కో లారీ 25 టన్నుల చొప్పున లెక్కేసినా, రోజుకి 10 వేల టన్నుల ఇసుక ఈఒక్క రీచ్ నుంచే తరలి పోతోంది. ఒక్కో టన్నుకి ఇక్కడ రూ.625లు వసూ లు చేస్తున్నారు. 10 వేల టన్నులకు రూ.625 చొప్పున ఒక్క రోజుకి రూ.62,50,000లు వంతున సంవత్సరానికి రూ.228 కోట్ల ఆదాయం ఈ ఎమ్మెల్యేకి వస్తోంది. ఈ నియోజక వర్గంలో 4 ర్యాంపులు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

- మిగతా 4లో..

# కదంతొక్కిన యువగళం

## దారిపొడవునా యువనేతకు నీరాజనాలు పట్టిన జనం

## నేడు పాదయాత్రకు విరామం, 19న విజయవాడలోకి ప్రవేశం



6

లోపలి పేజీల్లో..


మహిళల కష్టాలపై చంద్రబాబు మాటామంతీ 2

ప్రశ్నిస్తే దాడులు.. నోరెత్తితే కేసులు: చంద్రబాబు 4

ఓటర్ల జాబితా సవరణ గడువు పెంచండి: అచ్చెన్నాయుడు 5

చంద్రబాబును అడ్డు తప్పించేందుకు కుట్ర: వర్ల 5

వాలంటీర్ల ఎన్నికల ప్రచారం అభ్యంతరకరం: అశోక్‌బాబు 10

వివాదాస్పద స్థలంలో శ్రీవారి ఆలయ నిర్మాణమెందుకు 11

దోపిడీ, విధ్వంసక చక్రవర్తికి ప్రజల నీరాజనమా? 11


## బ్రోకర్ ధర్మాన మంత్రిగా కొనసాగవచ్చా?

- తన వెంచర్ లో ప్లాట్లు కొనమని సీనియర్ అధికారులపై మంత్రి ఒత్తిడి
- నివ్వెరపోయిన అధికారులు
- మంత్రి నిర్వాకం అధికార ప్రమాణ ఉల్లంఘన కాదా?

10

విజయవంతంగా అంతరిక్ష నౌక చంద్రయాన్-3 నుంచి

## విడిపోయిన ల్యాండర్ 'విక్రమ్'

5

# ధరల భారంతో ఎలా బతుకుతున్నారమ్మా?

- బస్సు ప్రయాణంలో మహిళలతో చంద్రబాబు మాటా మంతి
- తమ కష్టాలు చెప్పుకుని వాపోయిన మహిళలు
- సంక్షేమ పథకాలు అధికార పార్టీవారికే అందుతున్నాయి
- అధికారంలోకి రాగానే ఉచిత బస్సు ప్రయాణం, కుటుంబ ఆదాయం పెంపు









కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు గురువారంనాడు బస్సులో ప్రయాణించి మహిళలతో మాట్లాడి వారి కష్ట సుఖాలు తెలుసుకున్నారు. పెరుగుతున్న ధరల భారంతో జీవనం ఎలా సాగుతోందని ఆయన అడిగిన ప్రశ్నకు బస్సు ఛార్జీలు, కరెంటు బిల్లులు, నిత్యవసర ధరల భారంతో పడుతున్న తమ కష్టాలు తెలుపుకుని మహిళలు వాపోయారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి అండగా నిలుస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

టీడీపీ ప్రభుత్వం రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళల ఖర్చును తగ్గిస్తామని, అన్ని విధాల ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఇస్తున్న ఆర్థికసాయం వల్ల మీకేమీ ఉపయోగం లేదా అన్న చంద్రబాబు ప్రశ్నకు... ఈ చేత్తో ఇచ్చి, ఆ చేత్తో లాక్కుంటున్నారని, అప్పులు చేస్తే తప్ప సంసారాలు గడవడం లేదని మహిళలు జవాబిచ్చారు.

లారీలకు రోడ్ ట్యాక్స్ పెంచారని, కొత్తగా గ్రీన్ ట్యాక్స్ రూ.7,500లకు పెంచారని, గతంలో అది కేవలం రూ.200లే ఉండేదని చెప్పిన లారీ డ్రైవర్/యజమాని. పూతరేకులు అమ్మి రోజుకి రూ.200లు సంపాదిస్తున్నానని చెప్పిన లారీ డ్రైవర్ భార్య. ఇద్దరూ సంపాదిస్తున్నా.. ఐదురుగు సభ్యుల కుటుంబం గడవడం కష్టంగా ఉందని డ్రైవర్ దంపతులు తెలిపారు.

కష్టపడేవారికి ఎలా న్యాయం చేయాలని.. వారి ఆదాయం ఎలా పెంచాల న్నదే తన ఆలోచన అని చంద్రబాబు తెలిపారు. వైసీపీ వాళ్లకు తప్ప, ఇతర పార్టీల వాళ్లకు ఎలాంటి పథకాలు అందించడం లేదని పెంకిపాడు గ్రామ గృహిణి తెలిపారు. తన భర్త ఫోటోగ్రా ఫర్ అని, ఐదుగురు సభ్యులున్న కుటుంబం ఒక్కడి సంపాదనపైనే ఆధార పడిందని వివరించారు. సామాజిక పింఛన్లు పెంచలేదని, విద్యుత్ బిల్లులు భారీగా పెంచారని, గతంలో రూ.2వేలు వచ్చే బిల్లు ఇప్పుడు రూ.6 వేలు వస్తోందని పలువురు మహిళలు వాపోయారు.

ఈ ప్రభుత్వం వల్ల ఎప్పుడూ చూడని కష్టాలు ప్రజలు పడుతున్నారు. ప్రభుత్వ విధానాలు అనేవి అన్నివర్గాల ప్రజలకు మంచిచేసేలా ఉండాలి. టీడీపీ ప్రభుత్వం రాగానే మీ ఆదాయం పెంచేలా కొత్త విధానాలు అమలుచేస్తానని టీడీపీ అధినేత హామీ ఇచ్చారు.

# సర్పంచ్‌లకు గత వైభవం కల్పిస్తా : చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

కొన్ని అధికారాలు ఇచ్చింది" అని చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో స్వయం పరిపాలన ఎంత బలంగా ఉంటే, గ్రామాలు అంత త్వరితగతిన అభివృద్ధి చెంది పల్లెలు స్వయం సమృద్ధి సాధిస్తాయని మహాత్మాగాంధీ చెప్పారని గుర్తుచేశారు. 2002 లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచ్‌లకు 64 అధికారాలిచ్చినట్లు గుర్తుచేశారు.చెక్ పవర్ తోపాటు, రూ.3వేల గౌరవ వేతనం, రెవెన్యూ అధికారాలు కొన్ని సర్పంచ్‌లకు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 5కోట్ల జనాభా ఉంటే, 3.50 కోట్ల మంది గ్రామీణప్రాంతాల్లోనే ఉంటున్నారు. అంత జనాభాను పరిపాలించడానికి 12,920 మంది సర్పంచ్‌లతో పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామని చంద్రబాబు అన్నారు.

### సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిన జగన్‌రెడ్డి

అలాంటి సర్పంచ్‌వ్యవస్థను ఈ ముఖ్యమంత్రి నీరుగార్చి, సర్పంచ్‌ల హక్కు లతో పాటు, వారిద్వారా గ్రామాల అభివృద్ధికి వెచ్చించాల్సిన నిధుల్ని కూడాఈ ప్రభుత్వం పక్కదారి పట్టించి దుర్వినియోగం చేసిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నిధులు, నరేగా నిధులు వేరుగా పంచాయతీలకే వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా తమకున్న వనరుల్లో సర్పంచ్ లకు భాగస్వామ్యం కల్పిం చాలని కోరారు.

సర్పంచ్‌ల అధికారాన్ని వాలంటీర్లకు, సొంతపార్టీ నేతలకు అప్పగించిన ముఖ్యమంత్రి, తన అధికారాల్లో ఎవరైనా వేలు పెడితే ఊరుకుంటాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

రాష్ట్రచరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలుగుదేశం ప్రభుత్వం రూ.92 వేలకోట్లను గ్రామీణాభివృద్ధికోసం ఖర్చు పెట్టింది. అలాచేసిన ఏకైకపార్టీ టీడీపీనే. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్‌ల నిర్మాణంతోపాటు, వీధిలైట్ల ఏర్పాటు, తాగునీరు వంటి సౌకర్యాలుకల్పించాము. 25వేల కిలో



మీటర్ల సిమెంట్ రోడ్లువేశాం. 27 లక్షల ఎల్.ఈ.డీ లైట్లు వేయించే పని ప్రారంభించి, 21లక్షలు ఏర్పాటు చేశాం. ఈ లైట్లు పెట్టడంవల్ల విద్యుత్ వాడకం తగ్గి, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1138 కోట్లు ఆదా అయ్యాయి. 2,115పంచాయతీ భవనాలు, 5,800అంగన్‌వాడీ భవనాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్మించాం. గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంకోసం రూ.8,214 కోట్లు టీడీపీ ప్రభుత్వ ఖర్చుపెట్టింది. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ సిలిండర్లు అందించాం. స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా మహిళల ఆత్మగౌరవం కోసం 22 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. 45వేల చెరువుల్లో పూడిక తీయించాం. చెరువు కట్టపై మొక్కలునాటి, ఫెన్సింగ్ వేయించి, సుందరీకరణ పనులు చేపట్టాం. చెత్తనుంచి ఎరువు తయారీ కేంద్రాలు 9,599 వరకు నిర్మించాం. చెత్తసేకరణకు ట్రైసైకిళ్లు అందించి, తద్వారా తయారయ్యే ఎరువుని అమ్మే బాధ్యతను మార్క్ ఫెడ్ కు అప్పగించామని చంద్రబాబు వివరించారు.

టీడీపీ ప్రభుత్వంలో పంచాయతీల్లో జరిగిన పనులకు జాతీయ అవార్డులు వచ్చాయి. పంచాయతీ రాజ్ శాఖకు 100 అవార్డులు వచ్చాయి. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎక్కడికి వెళ్లినా స్థానిక ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ కూడా పక్కనే ఉండేవాడు. వారిని అంతగొప్పగా గౌరవించాను. టీడీపీ ప్రభుత్వం సర్పంచ్‌ల గౌరవాన్ని, హోదాను పెంచి, సమాజంలో వారికి ఒక ఉన్నతస్థానం కల్పించింది. అదంతా గత వైభవంగానే మిగిలి పోయిందని చంద్రబాబు బాధపడ్డారు.

ఈ ప్రభుత్వంలో సర్పంచ్ లపైనే కేసులు పెడుతున్నారు. 14, 15వ ఆర్థిక సంఘం గ్రామాల అభివృద్ధికి ఇచ్చిన నిధులు రూ.8,629కోట్లను, సర్పంచ్‌ల సంతకాలు లేకుండానే ఈ దొంగ ప్రభుత్వం దొంగిలించింది. మీకు తెలియ కుండా మీ డబ్బులు సాక్షాత్తూ రాష్ట్రప్రభుత్వమే తీసుకోవడం ఏమిటి? కేంద్రం పంచాయతీల్లో ఖర్చు పెట్టుకోవడానికి డబ్బులిస్తే, వాటిని జగన్ రెడ్డి వాడుకోవడమేంటని అయన ప్రశ్నించారు. ఆర్థిక సంఘం నిధులతో పాటు, నరేగా.. ఇతర నిధులు కలిపి రూ.35వేల కోట్లవరకు గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించబడ్డాయి. ఆ సొమ్మంతా ఏమైందో ఈ ప్రభుత్వానికే తెలియాలి. వాలంటీర్లకు రూ.5వేల జీతమిస్తున్న ప్రభుత్వం సర్పంచ్ కు మాత్రం రూ.3వేలే ఇవ్వటం సబబేనా అని చంద్రబాబు ప్రశ్నించారు.

ప్రజలతో నేరుగా ఎన్నుకోబడిన సర్పంచ్‌లకు ఆయా గ్రామాల అవసరాలు.. స్థానిక ప్రజల స్థితిగతులపై అవగాహన ఉంటుంది. ఇది ఆలోచించే అనాడు కేంద్ర ప్రభుత్వమైనా, టీడీపీ ప్రభుత్వమైనా సర్పంచ్‌లకు విశేష అధికారాలు కట్టబెట్టి, వారి సేవల్ని గ్రామాలఅభివృద్ధికి వినియోగించిందని చంద్రబాబు తెలిపారు.

### ఇళ్ల పట్టాల పంపిణీ అతి పెద్ద స్కామ్

వైసీపీప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో జరిగిన అతిపెద్ద స్కామ్ ఇళ్లపట్టాల పంపిణీ. చౌకధరకు భూమికొనడం... దాన్ని తిరిగి అధికధరకు ప్రభుత్వానికి అమ్మడం... తరువాత చదును పేరుతో నిధులు కాజేయడం ఎక్కువగా జరిగింది. ఈ విధంగా కేవలం భూమి కొనే తంతులోనే రూ.6 వేలకోట్ల వరకు అవినీతి జరిగిందని చంద్రబాబు అన్నారు.

### మురిగిపోయిన కేంద్ర నిధులు

ప్రతి ఇంటికీ తాగునీరు అందించడం కోసం కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకానికి కేటాయించిన నిధుల్ని రాష్ట్రప్రభుత్వం పూర్తిగా మురిగిపోయేలా చేసింది. ఇంటింటికీ కొళాయి అందించడంలో రాష్ట్రప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కేంద్రమంత్రే చెప్పారు. కేంద్రపథకాలతో పాటు రాష్ట్రప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత కూడా సర్పంచ్‌లదే అని చంద్రబాబు అన్నారు. గ్రామాలకు ఉపయోగపడే కొన్నిపథకాలకు కేంద్రప్రభుత్వం 40 నుంచి 90 శాతం వరకు సబ్సిడీ ఇస్తుంది. మిగిలినసొమ్ము చెల్లించకుండా అనేక పథకాల్ని ఈ ప్రభుత్వం నీరు గార్చింది. కేంద్రానికి పన్నులుకడుతూ, అది ఇచ్చే నిధుల్ని వినియోగించుకోలేక పోవడం నిజంగా ఈ ప్రభుత్వ అసమర్థతే అని ఆయన వ్యాఖ్యానించారు.

### పెండింగ్ నరేగా బిల్లులు

నరేగా పథకం కింద గతంలో చేసిన పనులకు సంబంధించి ఈ ప్రభుత్వం రూ.2,500కోట్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టింది. దానిపై సర్పంచ్‌లు, కాంట్రాక్టర్లు న్యాయస్థానాలకు వెళితే, రూ.1400కోట్లు చెల్లించి,మిగిలినవి ఆపేశారు. ఈ ప్రభుత్వ నిర్వాకంతో సర్పంచ్‌లు,పనులుచేసిన వారు ఆత్మ హత్యలకు పాల్పడే దుస్థితి. తెలుగు దేశం ప్రభుత్వంరాగానే ఈ బకాయిలన్నింటినీ వడ్డీతో సహా చెల్లిస్తుంది. సర్పంచ్‌ల గౌరవవేతనం కూడా పెంచుతామని,సర్పంచులు ఉత్సవ విగ్రహాలు కాదని, టీడీపీ ప్రభుత్వం రాగానే సర్పంచులకు పూర్వ వైభవం తీసుకొచ్చి వారిని నిజమైన పాలకులుగా చేస్తామని చంద్రబాబు వివరించారు.

సర్పంచ్‌లు ఏ కుర్చీకోసమైతే గతంలో పోరాడారో.. అదే పోరాటం ఈ ప్రభుత్వంపై చేయాల్సిన సమయం వచ్చింది. పంచాయతీ రాజ్‌వ్యవస్థ గౌరవం,వారసత్వంతో పాటు, పంచాయతీల గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనని ఆయన 13వేల మంది సర్పంచులకు పిలుపునిచ్చారు.

### ప్రశ్నలు-జవాబులు

పలువురు సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ.. సచివాలయ వ్యవస్థ సర్పంచుల అధీనంలో పనిచేయాలని, సైకో ముఖ్యమంత్రి అయి వ్యవస్థలన్నింటిని నాశనం చేశాడని, సర్పంచులు మరియు వారిని ఎన్నుకున్న ప్రజలు కష్టాలు పడుతుంటే సైకో ఆనందిస్తున్నాడని, సర్పంచుల హక్కులు, విధులు కాపాడేలా నూతన విధానం ప్రకటించి దసరాలోపు తీపి కబురు చెబుతానని, పార్టీలకు అతీతంగా సర్పంచులు పనిచేయాలని, బటన్ నొక్కుడు సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి దుష్ప్రచారాన్ని ఎండగట్టాలని అన్నారు.



# ప్రశ్నిస్తే దాడులు.. నోరెత్తితే కేసులు

- జగన్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదు
- మరో ఆరు నెలల్లో సైకో ఇంటికి వెళ్లటం ఖాయం
- రావులపాలెం సభలో నిప్పులు చెరిగిన చంద్రబాబు



రావులపాలెం: ప్రశ్నించిన వారిపై జగన్ దాడులు చేస్తున్నాడు... నోరెత్తితే కేసులు పెడుతున్నాడని టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో గురువారం రాత్రి నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఈనాడు పత్రిక జగన్ తప్పులను ప్రశ్నించింది... దీంతో 60 ఏళ్ల నుంచి ఉన్న మార్గదర్శిపై జగన్ దాడులు చేస్తున్నాడని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించినందుకు నాపై దాడి చేశారు.. మంత్రి పెద్దిరెడ్డి అక్రమాలను ప్రశ్నించినందుకు అంగళ్లు గ్రామంలో నాపై దాడి చేశారు. పైగా మళ్లీ నాపైనే కేసులు పెట్టారన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీలో భాగంగా ఈ రోజు రావులపాలెం వచ్చాను. మీ భవిష్యత్ కు నాది గ్యారెంటీ. అదే బాబు గ్యారెంటీ. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంపై వివరించేందుకు నేను ఇక్కడికి వచ్చాను. నిన్న మండపేటలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాను. వైసీపీ పాలనలో ఒక్క వర్గం కూడా ఆనందంగా లేదు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌కు ఇదే చివరి ఛాన్స్ కావాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బాదుడే బాదుడు!

జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ప్రజలపై బాదుడే బాదుడు కార్యక్రమం మొదలు పెట్టారన్నారని చంద్రబాబు విమర్శించారు. పెరిగిన ధరలతో ప్రజలు బతికే పరిస్థితి లేదు. నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కొద్దిసేపటి క్రితం బస్సు ఎక్కి ప్రయాణం చేశా. మహిళలతో మాట్లాడాను. వారి బాధలు విన్నాను. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల తమ బతుకులు భారం అయ్యాయి అని మహిళలు బాధపడ్డారు. కరెంట్ చార్జీలు ఈ ప్రభుత్వం 8 సార్లు పెంచింది. సోలార్ విద్యుత్ ద్వారా రెండు రూపాయలకు యూనిట్ విద్యుత్ వచ్చే అవకాశం మనకు ఉంది. దీన్ని ఉపయోగించుకోవడం ద్వారా మనం మంచి ఫలితాలు సాధించవచ్చు. సోలార్ విద్యుత్ ద్వారా కరెంట్ చార్జీలు తగ్గించే అవకాశం ఉంది. ఇది సాధ్యమే. టీడీపీ అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు తగ్గించి చూపిస్తాం. కరెంట్ చార్జీలు తగ్గితే అనేక వర్గాలు లబ్ధి పొందుతాయి. జగన్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ చార్జీలు పెరిగాయి. వృత్తి పన్ను పెరిగింది. చెత్తపన్ను వేశారు. నాణ్యత లేని మద్యం అమ్ముతున్నారు. 60 రూపాయలు ఉండే క్వార్టర్ బాటిల్ రూ. 200 చేశారు. ఈ ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. అందుకే గోవా మద్యం, గంజాయి వస్తున్నాయి...వీటితో పాటు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మద్యం కూడా వస్తుంది. రావులపాలెంలో కూడా గంజాయి దొరుకుతుంది. దీనిపై సీఎం స్పందించడా? జొన్నాడలో ఇసుక గుట్ట దగ్గరకు వెళ్లాను. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి అనుచరుడు అక్కడ ఇసుక అక్రమ రవాణా చేస్తున్నాడు. రోజుకు 400 లారీలు ఇక్కడి నుంచి అక్రమ రవాణా చేస్తున్నారు. జగన్ బటన్ నొక్కుతున్నా అన్నాడు... అందరికీ అమ్మఒడి ఒస్తుందా... కోతలు పెడుతున్నాడా లేదా?

### కోతలు లేకుండా పిల్లలను చదివించడానికి సాయం

కోతలు లేకుండా పిల్లలను చదివించడానికి సాయం చేసే ఉద్దేశంతో మనం తల్లికి వందనం పథకం తెచ్చామని చంద్రబాబు చెప్పారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇద్దాం. జగన్ పెన్షన్ 3 వేలు చేస్తాను అన్నాడు...కానీ ఇప్పటికీ చేయలేదు. జగన్ మాటలు కోటలు దాటుతున్నాయి...కానీ చేతలు గడప దాటడం లేదు. జగన్ పొట్ట అంతా అబద్ధాల పుట్ట. మనం వచ్చి ఉంటే మొదటి రోజు నుంచే పెన్షన్ 3 వేలు అయ్యేది. బాబాయిని చంపేసిన సీఎం, చెల్లెల్ని రాజకీయ అవసరాలకు వాడుకుని వదిలేసిన వ్యక్తి ప్రజలకు న్యాయం చేస్తాడా. అన్ని విషయాలు ఆలోచించి సూపర్ సిక్స్ పథకాలు తెచ్చాను. మహిళలను మహాశక్తిగా మార్చే పథకమే మహాశక్తి పథకం

**ఆడబిడ్డ నిధి:** 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం.

**తల్లికి వందనం:** బిడ్డల చదువుకు ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు.

**దీపం పథకం:** ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.

**ఉచిత ప్రయాణం:** మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

**యువగళం:** 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి

**అన్నదాత:** అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు. సబ్సిడీలు కొనసాగిస్తాం ఇంటింటికీ మంచినీరు అందిస్తాం. బీసీలకు రక్షణ చట్టం తెస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి మండలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. నాణ్యత లేని మద్యం అమ్మకుండా చేస్తాం. రేట్ల విషయంలో నియంత్రణ తీసుకువస్తాం. ఆక్వా రంగానికి యూనిట్ విద్యుత్ 1.50 రూపాయలకే ఇస్తాం. జగన్ అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు అయ్యింది. సైకో జగన్ మరో ఆరునెలల్లో ఇంటికి పోతాడు. మరి తాను చేసిన ఒక్క మంచి పని చెప్పగలడా అని చంద్రబాబు నిలదీశారు.

### ఇక్కడ ఎమ్మెల్యే చిల్లర జగ్గిరెడ్డి

కొత్త పేటలో ఉంది ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కాదు....చిల్లర జగ్గిరెడ్డి అని చంద్రబాబు విమర్శించారు. ఎమ్మెల్యే చిల్లర జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో భారతరత్న అంబేద్కర్ చిత్రపటాన్ని టిఫిన్ ప్లేట్లు పై ముద్రించారు. దీనిని ప్రశ్నించిన 18 మంది దళిత యువకులపై రాజ ద్రోహం కేసులు పెట్టి సెంట్రల్ జైలులో పెట్టారు. తప్పు చేసిన హోటల్ యజమానిపై స్టేషన్ బెయిల్ కేసు పెట్టారు. అలాంటి ఘోరాలకు నియోజకవర్గం కేంద్రం అయ్యింది. ఎమ్మెల్యే ఇసుక మాఫియాను నడిపిస్తున్నాడు. జగన్ మోహన్ రెడ్డికి జె ట్యాక్స్ ఉంటే....కొత్త పేటలో జగ్గిరెడ్డి ట్యాక్స్ ఉంది. నియోజక వర్గంలో భూమి అమ్మాలన్నా...లే అవుట్ వేయాలన్నా...అపార్ట్‌మెంట్ కట్టాలి అన్నా ఎమ్మెల్యేకు కమిషన్ ఇవ్వాలి. భూములపై వివాదాలు పెట్టడం..వాటిని కొట్టేయడం ఇదే ఎమ్మెల్యే పని. జగ్గిరెడ్డి నియోజక వర్గంలో ఒకే ఒక పని చేశాడు...అదే రావులపాలెంకు బార్ తీసుకువచ్చాడు. ధాన్యానికి మద్దతు ధర తేలేదు కానీ.... గంజాయి వేసుకుంటే మద్దతు ధర వస్తుంది అన్నట్లు ఇక్కడ నేతల తీరు ఉంది. పేదల భూములు 20 లక్షలకు కొని 60 లక్షలకు అమ్మారు. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో స్కాం చేశారు. ఇన్ని అరాచకాలు చేసిన ఎమ్మెల్యేని క్షమించకూడదని చంద్రబాబు అన్నారు.

# భారీ ఇసుక దోపిడీపై ముఖ్యమంత్రి 24 గంటల్లో సమాధానం చెప్పాలి





(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ 25 టన్నులు ఇసుక నింపిన లారీలను వేరే ప్రాంతాలకు తీసుకెళ్లి, అక్కడ ఇదే ఇసుకను డిమాండ్ ను బట్టి అధికధరకు అమ్ముతున్నారు. పైకి జేపీ వెంచర్స్ సంస్థ ముసుగేశారు. ఇసుక దోపిడీ అంతా ఈప్రభుత్వమే చేస్తోంది. సైకో ముఖ్యమంత్రి ఈ అడ్డగోలు దోపిడీపై ఏం సమాధానం చెబుతాడు? ప్రజల సంపదను, పేదవాళ్ల పొట్టగొట్టి తన ఎమ్మెల్యేలు, మంత్రులు దోచేస్తుంటే, ముఖ్యమంత్రికి సిగ్గూ..ఎగ్గూ లేదని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

గోదావరి నది నుంచి గతంలో పేదలు, మత్స్యకారులు మాత్రమే ఇసుక తవ్వేవారు. ఆ ఇసుకను సాధారణ ధరకు వాళ్లు అమ్ముకుంటూ జీవనోపాధి పొందేవారు. అలా బతికే వేలాది కుటుంబాల పొట్టగొట్టారు. నూతన ఇసుక పాలసీ అని చెప్పిన ఈ ముఖ్యమంత్రి నిర్మాణరంగాన్నే నిర్వీర్యం చేశాడు. భవన నిర్మాణ కార్మికుల జీవితాలు రోడ్డున పడేశాడు. సిమెంట్, ఇనుము ధరలు పెంచేయడంతో పేదలు, మధ్యతరగతి వారు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

టీడీపీ ప్రభుత్వంలో ఇసుకను ఉచితంగా అందించాం. ఇసుక లభించే ప్రాంతాలకు దగ్గరుండే గ్రామాల ప్రజలు తమకు కావాల్సినంత ఇసుక ఊరికే తీసుకెళ్లేలా చేశాం. ఆ అవకాశం ఇప్పుడుందా అని ప్రశ్నిస్తున్నా. ఇసుక మాఫియా దెబ్బకు సాధారణ ప్రజలకు ఇసుక దొరకని పరిస్థితి. ఇసుక రీచ్‌లలోకి ఎవరినీ రానీయకుండా కాపలా పెట్టారు. ఎవరైనా వస్తే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని చంద్రబాబు అన్నారు.

ప్రజలు భయపడితే భయపెట్టి, దొరికింది దొరికినట్టు దోచేసుకోవాలనుకుంటున్నారా? ప్రజల్ని నిలువునా దోచేస్తూ, రాక్షసుల కంటే దారుణంగా వారిని పీక్కు తింటున్నారు. ఒక్క ఇసుక ర్యాంప్ నుంచే రూ.228కోట్లు దోచేస్తున్నారంటే,రాష్ట్రంలో మొత్తం ఎన్ని ఇసుక రీచ్ లు ఉన్నాయి.. ఎంత దోచేస్తున్నారు? నెలకు రూ.20కోట్లు తాడేపల్లి కొంపకు కప్పం కట్టలేదని ఇటీవలే పశ్చిమగోదావరి జిల్లాలో ఒక ఎన్నారైని బలవంతం చేయడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని చంద్రబాబు గుర్తు చేశారు.

రాష్ట్రంలో జరిగే ఇసుక దోపిడీపై సైకో ముఖ్యమంత్రి 24 గంటల్లో సమాధానం చెప్పాలి. తక్షణమే వాస్తవాలతో శ్వేతపత్రం విడుదలచేయాలి. జేపీ వెంచర్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందం అమల్లో ఉంటే ఆ వివరాలు కూడా బయట పెట్టాలి. ముఖ్యమంత్రి, అతని అనుమాయులు బందిపోట్ల కంటే దారుణంగా తయారై, ఎక్కడికక్కడ ప్రకృతి వనరులు దోచుకుంటూ ప్రజల్ని పీక్కు తింటున్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని ఇసుక రీచ్ లనుంచి భారీస్థాయిలో ఇసుక తరలిపోతోంది. వేల లారీల్లో ఇసుక ఇతరప్రాంతాలకు తరలిస్తున్నా రు. ఇక్కడుండే వారికి మాత్రం ఇసుక దొరకడంలేదని వివరించారు.

రీచ్‌లో ఉన్న లారీ డ్రైవర్ల తో చంద్రబాబు మాట్లాడితే ఎలాంటి రసీదులు లేకుండానే రవాణా చేస్తున్నామని వారు తెలిపారు. లారీలో 50టన్నుల ఇసుక లోడ్ చేయించామని రెండురోజులకోసారి విశాఖపట్నం నుంచి వస్తామని ఒక లారీ క్లీనర్ వెల్లడించాడు

## కృష్ణారావు మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు: చంద్రబాబు



పాత్రికేయులందరూ కృష్ణారావు బాబాయ్ అని పిలుచుకునే సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్‌వీఎం కృష్ణారావు మృతి తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సంతాపం తెలియజేశారు. నిఖార్సైన జర్నలిస్టుగా, పక్షపాతం చూపని రాజకీయ విశ్లేషకునిగా కృష్ణారావు ఎంతో పేరు పొందారు. అయనతో నా ఆత్మీయ అనుబంధం సుదీర్ఘమైనది. కృష్ణారావు మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కృష్ణారావు ఆత్మకు శాంతి చేకూరాలి: నందమూరి బాలకృష్ణ



సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకులు సీహెచ్‌వీఎం కృష్ణారావు అకాల మృతి తెలుగు పత్రికారంగానికి తీరనిలోటని టీడీపీ సీనియర్ నాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాలుగా ఆయన వివిధ హోదాల్లో పనిచేసి అందరి చేత బాబాయ్ అంటూ ఆప్యాయంగా పిలిపించుకునేవారు. ప్రతి అంశం పట్ల లోతైన విశ్లేషణ అయన ప్రత్యేకత. అయన అత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో బాలకృష్ణ పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ సీహెచ్‌వీఎం కృష్ణారావు మృతికి అచ్చెన్నాయుడు సంతాపం



సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ విశ్లేషకుడిగా ప్రాచుర్యం పొందిన సీహెచ్‌వీఎం కృష్ణారావుమృతి చెందడం బాధాకరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. గత 4 దశాబ్దాలుగా జర్నలిజం రంగానికి చేస్తున్న కృషి ఆయన అంకితభావానికి నిదర్శనం. జర్నలిజంలో అంచలంచెలుగా ఎదిగి చెరగని ముద్ర వేసుకున్నారు. అయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగించండి

### కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ

అమరావతి: రాష్ట్రంలో ఇంటింటికీ తిరిగి చేస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం గడువు పొడిగించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. ఈ మేరకు గురువారం కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు.

ఈ నెల మొదట్లో ప్రారంభం కావాల్సిన ఈ కార్యక్రమం వర్షాల కారణంగా అనేక నియోజకవర్గాల్లో ప్రారంభం కాలేదు. బీఎల్‌ఓలు సమావేశాలకు హాజరు కాక, జిల్లా ఎన్నికల అధికారులకు స్పష్టత లేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం సమగ్రంగా జరగలేదు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని మరో రెండు



వారాలు పొడిగించండి. ఇంటింటి సర్వే ఇప్పటికి కేవలం 60-65 శాతమే మాత్రమే పూర్తయింది. గడువు తేదీ అగస్టు 20 నాటికి 70 మాత్రమే పూర్తయ్యే అవకాశం ఉంది. అసమగ్ర ఓటర్ల జాబితాలతో నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణ అసాధ్యం. ఓటర్ల జాబితాల్లో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. అర్హులైన వేలాది ఓటర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారు. వైకాపా నాయకులు ప్రోద్భలంతో గ్రామ, వార్డు వాలంటీర్లు, పోలీసులు ప్రమేయంతో ఓట్ల తొలగింపులు, చేర్పులు చేశారు. ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమం సమగ్రంగా నిర్వహించేలా కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు.

### విజయవంతంగా అంతరిక్ష నౌక నుంచి

# విడిపోయిన ల్యాండర్ 'విక్రమ్'

- చంద్రయాన్-3లో మరో కీలక ముందడుగు..
- ఇక మిగిలింది ఒక్క అడుగే!
- డీబూస్టింగ్ తర్వాత.. తక్కువ కక్ష్యలోకి ల్యాండర్
- ఈనెల 23న చంద్రుడి దక్షిణ ధృవం ఉపరితలంపై ల్యాండింగ్




న్యూఢిల్లీ: చల్లని వెన్నెలను కురిపించే చంద్రుని గురించి లోతుగా తెలుసుకోవాలనే కలలను సాకారం చేయాలన్న లక్ష్యంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న చంద్రయాన్-3లో మరో కీలక ఘట్టం విజయవంతం అయింది. జాబిల్లి వైపు వడివడిగా.. ఒక్కో దశను దాటుకుంటూ సాగుతున్న చంద్రయాన్-3 ప్రయాణంలో గురువారం కీలక ముందడుగు పడింది. ఈ అంతరిక్ష నౌకలోని విక్రమ్ లాండర్ మాడ్యూల్ విజయవంతంగా ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయింది. దీంతో భారతదేశం చంద్రునికి మరింత చేరువ అయింది. ఈ సందర్భంగా ఇస్రో ఇచ్చిన ట్వీట్‌లో ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విక్రమ్ లాండర్ విజయవంతంగా విడిపోయిందని తెలిపింది.

ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన విక్రమ్ లాండర్ చంద్రునిపైకి తుది దశ ప్రయాణాన్ని ప్రారంభించిందని ఇస్రో వెల్లడించింది. ఇక దీనికి ప్రొపల్షన్ మాడ్యూల్ అవసరం ఉండదని చెప్పింది. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన తర్వాత.. ల్యాండర్‌ను డీబూస్ట్ (వేగాన్ని తగ్గించే ప్రక్రియ) చేయనున్నారు. భారత కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు నెమ్మదిగా కాస్త దిగువ కక్ష్యపైకి విక్రమ్ లాండర్ చేరే విధంగా సన్నాహాలు చేసినట్లు తెలిపింది. పెరిలున్ (చంద్రుడికి అత్యంత దగ్గరి ప్రదేశం)కు 30 కిలోమీటర్లు, అపోలూన్ (చంద్రుడికి దూరంగా ఉన్న ప్రదేశం)కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలో ల్యాండర్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఆర్బిట్‌లోకి ల్యాండర్ చేరుకున్న తర్వాత.. 23వ తేదీన సాఫ్ట్ ల్యాండింగ్‌కు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఇస్రో తెలిపింది. చంద్రుడి ఉపరితలంపై దిగిన వెంటనే.. ప్రజ్ఞాన్ రోవర్ ఫొటోను ల్యాండర్ తీస్తుంది. తర్వాత రోవర్ రంగంలోకి దిగి పరిశోధన ప్రారంభిస్తుంది. కాగా ప్రొపల్షన్ మాడ్యూల్ ప్రస్తుత కక్ష్యలో దాదాపు కొన్ని నెలలు లేదా సంవత్సరాలు ప్రయాణిస్తుందని ఇస్రో తెలిపింది. భూమి వాతావరణంపై స్పెక్ట్రోస్కోపిక్ అధ్యయనం చేస్తుందని వివరించింది. అంటే కాంతి, ఇతర రేడియోధార్మిక కిరణాలను బయటకు పంపడం, వాటిని లోపలికి తీసుకోవడం గురించి అధ్యయనం చేస్తుంది.

# ఓటమి భయంతోనే చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం కుట్రలు

### - టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపణ

అమరావతి: ఓటమి భయంతోనే టీడీపీ అధినేత చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు కేసులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఇందుకు నిదర్శనమన్నారు. పులివెందులలో చంద్రబాబు సమావేశానికి కనీ వినీ ఎరుగని రీతిలో వచ్చిన ప్రజా స్పందన చూసి జగన్‌కు గంగవెర్రులెత్తాయి. పుంగనూరు కేసులో చిత్తూరు ఎస్పీ, డీఐజీ అమ్మిరెడ్డి, ముఖ్యమంత్రి జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి కలిసి చంద్రబాబుపై కుట్ర పన్ని హత్యాయత్నం కేసు నమోదు చేశారు. పుంగనూరులో తెలుగుదేశం కార్యకర్తల తలకు, కాళ్లకు, ఒంటిపై విపరీతంగా దెబ్బలు తగిలాయి. ఈ దిశగా దర్యాప్తు చేయరా? ఎస్పీ రిశాంత్ రెడ్డి, డీఐజీ అమ్మిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, జగన్ రెడ్డిల కుట్రను ప్రజలు నమ్మవద్దు. పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా బాబు డ్రైవర్‌ను కొట్టి, భయపెట్టి అతని నుండి స్టేట్‌మెంట్‌ను వీరే రికార్డు చేసి అతని సంతకం తీసుకున్నారు. ఆ స్టేట్ మెంట్ కల్పితం, కుట్రపూరితం. ప్రభుత్వాలు మారినా, ముఖ్యమంత్రులు మారినా అదే పోలీసు యంత్రాంగం కొనసాగుతుందనే విషయన్ని పోలీసులు గ్రహించాలి. పోలీసులను చంపాలని టీడీపీ ఎందుకు కుట్ర పన్నుతుంది. రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలకు లోబడి శాంతిని కాపాడాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగానికి ఉంది. పోలీసులను టార్గెట్ చేసుకుని వారిని శత్రువులుగా చూసే రాజకీయ ఉద్దేశం టీడీపీకి ఎప్పుడూ లేదు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తాను తలపెట్టిన కుట్రలు, నేరాల్లో కొంతమంది పోలీసు



అధికారులను భాగస్వాముల్ని చేస్తున్నారనేదే మా అవేదన. అంగళ్లు, పుంగనూరు బైపాస్‌ల వద్ద జరిగిన ఘటనలపై ఒక స్థానిక రాజకీయ నాయకుడిని, సహాయకుడిని లోబరచుకున్నారు. టీడీపీ సీనియర్ నాయకులు పోలీసులపై దాడి చేయడానికి కుట్ర పన్ని అమలు చేసినట్లుగా బలవంతంగా వాంగ్మూలం తీసుకున్నారు. ఈ కేసులో ఏదో మహా విజయం సాధించినట్లు జగన్ ప్రభుత్వం చంకలు గుద్దుకుంటోంది. ఓటమి భయంతో చంద్రబాబుకు వ్యతిరేకంగా జగన్ రెడ్డి పన్నిన కుట్రలో ఈ వాంగ్మూలం ఒక భాగం. చంద్ర బాబును అడ్డు తొలగించుకోవడా నికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చంద్రబాబు పర్యటనల సందర్భంగా సరైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. అంగళ్లు, పుంగనూరు బైపాస్‌ల వద్ద చంద్రబాబుకు రక్షణగా ఉండే ఎన్ఎస్‌జీ సిబ్బంది తమ బుల్లెట్ ప్రూఫ్ షీల్డ్‌ను అడ్డుపెట్టి కాపాడివుండకపోతే చంద్రబాబుపై భీకర దాడి జరిగి ఉండేది. ఈ దృశ్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అందరూ టీవీల్లో చూశారు. గత ఎన్నికలకు ముందు సొంత బాబాయిని లేపించేసిన జగన్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి చంద్రబాబును అవసరమైతే అడ్డు తొలగించడానికి ఏమాత్రం వెనుకాడడు. జన్మతహా జగన్‌ది క్రిమినల్ మైండ్. చంద్రబాబు పట్ల జగన్ రెడ్డి వ్యవహారం, అలోచనా శైలి, జగన్ గతం ఆందోళనకరంగా ఉంది. ఏదేమైనా ప్రతి తెదేపా కార్యకర్త తమ ప్రాణాలు పణంగా పెట్టైనా జగన్ కుట్రల నుండి చంద్రబాబును కాపాడుకుంటారు. తన కుట్రలు అమలు చేయడానికి పోలీసులను బలిపశువులు చేయొద్దని ముఖ్యమంత్రికి సూచిస్తున్నాం. పద్ధతి ప్రకారం రాజకీయ పోరాటం చేద్దాం. కుట్రపూరిత రాజకీయాలతో నవ్యాంధ్రను కలుషితం చేయొద్దని జగన్ రెడ్డిని కోరుకుంటున్నాం. ఎన్ని కుట్రలు పన్నాలనుకున్నా, ఎన్ని అఘాయిత్యాలు చేయాలనుకున్నా చంద్రబాబును ఏమీ చేయలేరు. ప్రజలు ఆయన వెంటే ఉన్నారు. చంద్రబాబుకు ఏ ఇబ్బంది కలిగినా.. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాల్సివుంటుందని వర్ల రామయ్య హెచ్చరించారు.

# మంగళగిరి నియోజకవర్గంలో
# కదంతొక్కిన యువగళం



మంగళగిరి: జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 187వ రోజు మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో కదం తొక్కింది. సొంతగడ్డపై యువనేత లోకేష్ తన నియో జకవర్గ ప్రజలను అప్యాయంగా పలకరి స్తూ, వారి సమస్యలు వింటూ ముందుకు సాగారు. యర్రబాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువనేత పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. భారీ గజమాలలు, హారతులతో స్వాగతించారు. పాదయాత్ర దారిలో వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేతకు విన్నవించారు. కృష్ణానది చెంతనే ఉన్నా ఇసుక దొరకడంలేదని, విద్యుత్ ఛార్జీల భారం మోయలేని విధంగా తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు. మరి కొద్ది నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి విధించిన అడ్డగోలు పన్నులు, పెంచిన విద్యుత్ ఛార్జీలను సమీక్షించి, ఉపశమనం కలిగిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. యర్రబాలెం నుంచి ప్రారంభమైన పాదయాత్ర... డోలాస్ నగర్, ప్రకాష్ నగర్, నులకపేట, సాయిబాబా గుడి, సలామ్ సెంటర్, గేట్ సెంటర్, ఎన్టీఆర్ విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, ఉండవల్లి సెంటర్ మీదుగా కరకట్ట వద్ద చంద్రబాబు నాయుడు నివాసం వద్ద విడిది కేంద్రానికి చేరుకుంది. 187వరోజు యువనేత లోకేష్ 10.2కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2496.5 కి.మీ.ల మేర పూర్తయింది. యువగళం పాదయాత్రకు 18వతేదీన తాత్కాలిక విరామం ప్రకటించారు. 19వతేదీ సాయంత్రం తమ నివాసం నుంచి యాత్ర ప్రారంభించి, ప్రకాశం బ్యారేజి మీదుగా విజయవాడ నగరంలోకి అడుగుపెడతారు.





## మాది హ్యూమనిజం... మీది ఫ్యాక్షనిజం!



పేదోళ్ల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల రద్దుతో సైకో ముఖ్యమంత్రి అభాగ్యుల నోటికాడ కూడు లాగేస్తే, సొంత నిధులతో మేం అన్నార్తుల ఆకలి తీరుస్తున్నాం. ఈ ఫోటోలో కన్పిస్తున్నది మంగళగిరి నియోజకవర్గం నులకపేటలో నేను ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్. పేదలు కడుపునిండా పట్టెడన్నం తింటే ఓర్చుకోలేని జగన్... వేదికలపై మాత్రం నేను పేదవాడి పక్షమంటాడు. జగన్‌రెడ్డి సిద్ధాంతం పచ్చినెత్తురు తాగే ఫ్యాక్షనిజమైతే... మాది సకలజనులు సుభిక్షింగా ఉండాలనే హ్యూమనిజం!!





## జగన్ ఫిష్ ఆంధ్రతో యువత భవిత ఫినిష్!

నులకపేటలో ఫిష్ ఆంధ్ర మార్టు వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది మంగళగిరి నియోజకవర్గం నులకపేటలో జగన్‌రెడ్డి గారు ఏర్పాటు చేసిన ఫిష్ అంధ్ర దుకాణం. నేతిబీరలో నెయ్యి లేనట్లే...ఫిష్ ఆంధ్రలోకూడా చేపలు మాత్రం కనపడవు. పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలివ్వడం చేతగాని జగన్... చదువుకున్న యువకులతో చేపలు, మాంసం దుకాణాలు పెట్టించాడు. చంద్రబాబు పాలనలో కియా, టిసిఎల్, ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్ లాంటి సంస్థలను రప్పించి లక్షలాదిమందికి ఉద్యోగాలిస్తే... సైకో పాలనలో ఉన్న పరిశ్రమల ను తరిమేసి యువత భవితను చీకటిమయం చేశాడు. విధ్వంసకుడి అరాచకానికి, విజనరీ లీడర్‌కు ఉన్న తేడా గమనించారా?! అంటూ లోకేష్ వ్యాఖ్యానించారు.












# టీడీపీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం

## వైసీపీని వీడుతున్న మంగళగిరి కీలక నేతలు

### లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన 300పైగా కుటుంబాలు

యర్రబాలెం(తాడేపల్లి) : మంగళగిరిలో వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. కీలక నేతలంతా వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా... గురువారం డాన్ బాస్కో స్కూల్ వద్ద విడిది కేంద్రంలో పలువురు వైసీపీ నేతలు లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నిడమర్రు గ్రామానికి చెందిన పాముల పాటి వీరశివారెడ్డి, తాడేపల్లికి చెందిన సూరెడ్డి వెంకటరెడ్డి, కె.నాగేశ్వరావు టీడీపీ కండువా కప్పుకున్నారు. నవులూరుకు చెందిన ఏపూరి సురేష్ నాయుడు, పంచల సువార్త, వేమూరు ప్రణయ్, యర్రబాలెం గ్రామానికి చెందిన దూళ్ల శేష గోపయ్య వీరితో పాటు మంగళగిరి పట్టణానికి చెందిన 13వార్డు, తాడేపల్లిలోని 2, 5, 7, 23వ వార్డులు, నవులూరు, కృష్ణాయ పాలెం, యర్రబాలెంకు చెందిన సుమారు 300పైగా కుటుంబాల వారు చేరారు. వీరందరికీ లోకేష్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.





## విధి పగబడితే లోకేషన్న దారిచూపాడు!

### యువనేత రాకతో రెహానా సంతోషం




ఆమె పేరు షేక్ రెహానా, తాడేపల్లిలో నివాసముంటోంది. విధి ఆడిన వింత నాటకంలో ఏడాది క్రితం భర్తను కోల్పోయింది. చంటిబిడ్డతో ఏంచేయాలో పాలుపోని స్థితిలో స్థానిక నాయకుల ద్వారా తమ కష్టాలను యువనేత లోకేష్‌కు విన్నవించుకుంది. పాదయాత్రకు బయలుదేరే నెలముందు ఆమెకు టిఫిన్ బండి సమకూర్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత లోకేష్ అకస్మికంగా రెహానా టిఫిన్ బండి వద్దకు రావడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మీ దయతో ప్రస్తుతం నెలకు 30వేలు సంపాదిస్తూ, కుటుంబాన్ని పోషిస్తున్నానని ఆనందంగా చెబుతూ యువనేతకు అల్పాహారాన్ని అందజేసింది. గతంలో 300 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు 800 అయిందని చెప్పింది. తాను నివసించే ఇంటికి పట్టాలేదని తెలిపింది. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి పట్టాతోపాటు ఇల్లు కూడా నిర్మించి ఇస్తామని చెప్పి యువనేత ముందుకు సాగారు.

## రవాణారంగ సమస్యలు పరిష్కరించాలి:

### ట్రక్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

యర్రబాలెం క్యాంప్ సైట్‌లో మంగళగిరి న్యూఆంధ్ర మోటార్ ట్రక్కర్స్ అసోసియేషన్ సభ్యులు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సరుకు ఎగుమతి, దిగుమతి సమయంలో ముఠా, గుమస్తా, పోలీసు మామూళ్ల పేరుతో డ్రైవర్ల కిరాయి డబ్బులకు వ్యాపార సంస్థలు పూర్తిగా ఇబ్బందులు పెడుతున్నాయి. డిజిటల్ లేదా నగదుగా కిరాయి డబ్బులు అందించేలా చూడాలి. సరుకు దిగుమతి, ఎగుమతి సమయంలో లోడ్ ఆగినప్పుడు వెయిటింగ్ ఛార్జీలు ఇవ్వాలి. దళారులు ఖచ్చితంగా ప్రభుత్వ అనుమతి పొందేలా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల వేల రూపాయల సర్వీసు ట్యాక్సు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. జీరో వ్యాపారానికి అవకాశం ఉండదు. డ్రైవర్లు, వాహన యజమానులకు చట్టాలు హక్కులు, విధులపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి. రవాణారంగం అభివృద్ధిలో వాహన తయారీ కంపెనీలను బాధ్యులను చేయాలి. రాష్ట్ర స్థాయి హైవేలను ఎక్కువ మొత్తంలో అభివృద్ధి చేయాలి. వాహనదారులకు భారంగా మారిన డీజిల్ రేట్లు తగ్గించాలి. పెరిగిన రేట్లకు అనుగుణంగా గిట్టుబాటు కిరాయిని నిర్ణయించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ స్లాబ్ విధానం ద్వారా కమర్షియల్ వాహనాలకు ట్యాక్స్ తగ్గించేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలను రిక్వెస్ట్ చేయాలి. డ్రైవింగ్ ట్రైనింగ్ స్కూల్ కనీసం జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలి. డ్రైవర్ రెస్ట్ పాయింట్లను ఏర్పాటు చేయాలి. అక్కడ వసతులు కల్పించి వాహన యజమానులకు పర్యవేక్షణా బాధ్యతలను అప్పగించాలి. వన్ నేషన్..వన్ ట్యాక్సు ద్వారా రోడ్డు ట్యాక్సు క్రమబద్ధీకరించాలి. ఓవర్ లోడ్, ఓవర్ హైట్ కేసులకు లారీ యజమాని మాత్రమే కాకుండా సరుకు యజమానిని కూడా బాధ్యుడిని చేస్తూ చట్టాలను సవరించాలి. నో ఎంట్రీల పేరుతో, పోలీసు శాఖ తీసుకున్న నిర్ణయాలతో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడంతో మా పని దినాలు తగ్గి ఇబ్బందిగా ఉంది. అభివృద్ధి చెందిన, చెందుతున్న పట్టణాల్లో షాపులకు అనుబంధంగా గోడౌన్‌లను పూర్తిగా ఊరి బయట టెర్మినల్స్ ఏర్పాటు చేయాలి. ప్రమాదాల సమయంలో పోలీసులు స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం ఇచ్చినప్పటికీ అధికమొత్తంలో ఫార్మాలిటీస్‌తో ఇబ్బంది పెడుతున్నారు. వాటినుండి విముక్తి కలిగించాలి.

#### జగన్ పాలనలో కుదేలైన రవాణా రంగాన్ని ఆదుకుంటాం

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక రవాణారంగం పూర్తిగా కుదేలైంది. ప్రభుత్వం విధిస్తున్న అడ్డగోలు పెనా ల్టీలు, పన్నుల కారణంగా వాహనాల యజమానులు డ్రైవర్లుగా మారాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి.కరోనా కారణంగా ఓవైపు రవాణారంగం కోలుకోలేని దెబ్బతింటే, మరోవైపు జె-ట్యాక్స్ మూలిగే నక్కపై తాటిపండులా తయారైంది.టిడిపి అధికారంలోకి రాగానే అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి, పారదర్శకమైన డిజిటల్ లావాదేవీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం.హైవేల పక్కన రెస్ట్‌రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. మామూళ్ల కోసం వాహనదారులను పోలీసులు, రవాణాశాఖ అధికారులు ఇబ్బందులు పెట్టకుండా చర్యలు చేపడతాం. జీరోవ్యాపారాలకు అవకాశమివ్వ కుండా దళారులను కట్టడి చేస్తాం. డ్రైవర్లు, వాహన యజమానులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. డీజిల్ రేట్లను తగ్గించి వాహనదారులు, ప్రజలకు ఉపశమనం కలిగిస్తాం.

## మా సమస్యలు పరిష్కరించాలి: తాడేపల్లి దళితులు



తాడేపల్లి ప్రకాష్ నగర్ లో దళితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.వైసీపీ పాలనలో దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.అంబేద్కర్ విదేశీవిద్య పథకాన్ని పునరుద్ధరించాలి.బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాన్ని కొనసాగించాలి.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు సబ్సిడీలోన్లు అందించాలి.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళితుల సంక్షేమానికే ఉపయోగించాలి.దళిత నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.దళితులపై వైసీపీ పాలనలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి.దళిత పారిశ్రామికవేత్తలకు సబ్సిడీలు కొనసాగించాలి.మంగళగిరి నియోజకవర్గం దళితులకు ఇళ్ల స్థలాల సమస్యల్ని పరిష్కరించాలి.బ్రహ్మానందపురంలోని కారురాయిని అక్రమంగా తవ్వుతున్న వైసిపి నాయకులపై చర్యలు తీసుకోవాలి.1993లో ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ బాధితులకు నేటికీ పరిహారం అందలేదు. పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి.టీడీపీ అధికారంలోకి వచ్చాక మా సమస్యల్ని పరిష్కరించాలి.

#### జగన్ ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

ఎన్నికల సమయంలో ముద్దులు పెడుతూ దళితులపై కపటప్రేమను ఒలకబోసిన జగన్ అధికారంలోకి వచ్చాక వారి సంక్షేమాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.28,147 కోట్లు దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి.ఎస్సీల కోసం గత ప్రభుత్వం అమలుచేసిన 27సంక్షేమ పథకాలను రద్దుచేసి తీరని అన్యాయం చేశాడు.తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు, హత్యలు చేయడం నిత్యకృత్యంగా మారింది.టిడిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే జగన్ ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్దరిస్తాం.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం.ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇవ్వడంతో పాటు పక్కా ఇళ్లు నిర్మిస్తాం.ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.అక్రమంగా క్వారీయింగ్ చేసేవారిపై ఉక్కుపాదం మోపుతాం.







# రెగ్యులర్ పట్టాలివ్వాలి:

## నులకపేట గ్రామస్తులు

మంగళగిరి నియోజకవర్గం నులకపేట కాలనీల ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా ప్రాంతం ఎక్కువమంది రోజువారీ కూలీలు, పేదలు నివసిస్తున్నాం.మా ప్రాంతం ఫారెస్టు పరిధిలోనిది కావడంతో సరైన సౌకర్యాలు లేవు.త్రాగునీరు, రోడ్లు, డ్రైన్లు, కరెంటు ఇతర మౌలిక సదుపాయాలు లేవు.వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు, విషపురుగులు, పాములు వస్తున్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక డీ ఫారెస్టుగా మార్చి మాకు ఇళ్లపట్టాలు ఇవ్వాలి.నులకపేటలోని అసైన్డ్ భూముల్లో నివాసం ఉంటున్న వారి స్థలాలకు రెగ్యులర్ పట్టాలివ్వాలి.ఈ పట్టాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రత్యేక జీఓ మంజూరు చేయాలి.కరెంట్ బిల్లుల బాదుడుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. బిల్లులు తగ్గించాలి.

**అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నివర్గాల ప్రజలు బాధితులుగా మారారు.9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్ సామాన్య ప్రజల నడ్డివిరిచారు.గతంలో 300వచ్చే కరెంటు బిల్లులు ఇప్పుడు వెయ్యిరూపాయలు వస్తోంది. మరోసారి జగన్ ముఖ్యమంత్రి అయితే అస్తులు అమ్ముకొని బిల్లులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై ఏ మాత్రం శ్రద్ధ చూపని జగన్, బాదుడే బాదుడు అన్న చందంగా పన్నుల భారం మోపుతున్నారు.టీడీపి అధికారంలోకి వచ్చాక పెంచిన విద్యుత్ ఛార్జీలను సమీక్షించి పేదలకు ఉపశమనం కలిగిస్తాం.నులకపేట ప్రాంతంలోని పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం.ఫారెస్టు అధికారులతో మాట్లాడి డీఫారెస్టుగా మార్చే అంశాన్ని పరిశీలిస్తాం.అసైన్డ్ భూములను రెగ్యులర్ చేసి పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.నులకపేట ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలి:

### తాడేపల్లి 6వ వార్డు ప్రజలు

తాడేపల్లి సలాం సెంటర్ లో 6వవార్డు ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తాడేపల్లి పట్టణం లో 60ఏళ్లుగా రైల్వే కొండ పోరంబోకు స్థలాల్లో నివాసం ఉంటున్నాం.మా ప్రాంతంలో అధికంగా ఉన్న వడ్డెర, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు భూములు లేవు.మా అధీనంలో ఉన్న భూములను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని వైసిపి నాయకులు విస్మరించారు. మీరు అధికారంలోకి వచ్చాక మాభూములను రెగ్యులరైజ్ చేయాలి. 400ఇళ్లలో వెయ్యి మంది జనాభా ఉన్నాం. ఇళ్లు లేని వారికి స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలి.కృష్ణా నది చెంతనే ఉన్నా ఇసుక రేటు మండి పోతోంది. దీనివల్ల భవన నిర్మాణాలు బాగా తగ్గాయి. ఈ రంగంపై చాలా విభాగాల కార్మికులు ఆధార పడి ఉన్నారు. ఇసుక ధరలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకోండి.

**ఇల్లు లేని ప్రతిపేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం**

జగన్ అండ్ కోకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు. కృష్ణా నదిలో ఇసుక పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులో లేకుండా పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ వేలకోట్లు దోచుకుంటున్నారు. పేదవాడి సెంటుపట్టాల పేరుతో రూ.7వేల కోట్లు దోచుకున్న వైసిపి నేతలు, ఇచ్చిన పట్టాలను కూడా వాస్తవ లబ్దిదారులకు కాకుండా తమ పార్టీవారికి ఇచ్చుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక దీర్ఘ కాలంగా పేదల అనుభవంలో ఉన్న భూములను గుర్తించి, రెగ్యులర్ చేస్తాం. ఇల్లు లేని ప్రతిపేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం. మెరుగైన ఇసుక పాలసీని తెచ్చి సామాన్యులకు ఇసుకను అందుబాటులోకి తెస్తాం.

## పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నాం:

### తాడేపల్లి రెడ్డి సామాజికవర్గీయులు

తాడేపల్లి గేట్ సెంటర్ లో రెడ్డి సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా ప్రధాన వృత్తి వ్యవసాయం.పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నాం.అకాల వర్షాలతో పసుపుపంట కళ్లాల్లో తడిచిపోవడంతో సరైన ధర రావడం లేదు.మిర్చి పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు.వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు.తాడేపల్లి రైవస్ కాలువపై ఉన్న బ్రిడ్జి కూలిపోయే స్థితిలో ఉంది.మీరు అధికారంలోకి వచ్చాక 4లైన్ల క్రొత్తబ్రిడ్జి నిర్మించాలి.మా రైతుల సమస్యలను పరిష్కరించాలి.

**రైతులకు న్యాయం చేస్తాం**

జగన్ చేతగానిపాలన రైతులకు పాలిట శాపంగా మారింది.సొంత కుటుంబసభ్యులకే న్యాయం చేయని జగన్... రెడ్డి సామాజికవర్గానికేం చేస్తారు?వైసిపి పాలనలో కేవలం నలుగురు రెడ్లు మాత్రమే బాగుపడ్డారు. ముఖ్యమంత్రి కావడానికి రెడ్డి సామాజికవర్గాన్ని వాడుకుని అధికారంలోకి వచ్చాక వదిలేశాడు.టీడిపి అధికారంలోకి వచ్చాక రైతులకు న్యాయం చేస్తాం.వైసీపీ రద్దు చేసిన రైతు సంక్షేమ పథకాలు, సబ్సిడీలను పునరుద్ధరిస్తాం.పెట్టుబడులను తగ్గించి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి న్యాయం చేస్తాం.తాడేపల్లి రైవస్ కాలువ బ్రిడ్జి కొత్తది నిర్మించడానికి చర్యలు చేపడతాం.







## ఉపాధి కార్యక్రమాలు పెంపొందించండి:

### తాడేపల్లి స్త్రీశక్తి ప్రతినిధులు

తాడేపల్లి ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ లో స్త్రీశక్తి ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మీరు నెలకొల్పిన స్త్రీశక్తి స్వయం ఉపాధి శిక్షణను కొనసాగిస్తున్నాం.ఈ సంస్థలో అనేక మంది మహిళలు కుట్టుపని నేర్చుకుని ఉపాధి పొందారు.మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపే మరిన్ని ఉపాధి కార్యక్రమాలు పెంపొందించండి.తాడేపల్లిలోని స్త్రీశక్తి బ్రాంచిని కొనసాగించాలని మహిళలందరూ కోరుకుంటున్నారు.అధికారంలోకి వచ్చాక మరిన్ని సదుపాయాలు పెంచాలని కోరుతున్నాం.

**స్త్రీ శక్తి మోడల్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేపడతాం**

మహిళల స్వావలంబనకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చే పార్టీ తెలుగుదేశం. చంద్రబాబునాయుడు డ్వాక్రాసంఘాల ద్వారా రాష్ట్రంలో మహిళల స్వావలంబనకు కృషిచేశారు. అధికారంతో సంబంధం లేకుండా మంగళగిరి నియోజకవర్గంలో 27 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాను. స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు వివిధ వృత్తుల్లో శిక్షణతోపాటు పనిముట్లు కూడా అందజేస్తున్నాం. అధికారంలోకి వచ్చాక స్త్రీ శక్తి మోడల్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా చేపడతాం.

## ఆర్థిక తోడ్పాటునందించాలి:

### అగ్నికుల క్షత్రియులు

తాడేపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద అగ్నికుల క్షత్రియ ఐక్యవేదిక నాయకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.అగ్రికుల క్షత్రియులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థిక తోడ్పాటునందించాలి.45ఏళ్లు నిండిన అగ్రికుల క్షత్రియులకు కార్పొరేషన్ నుండి రూ.5వేలు పెన్షన్ మంజూరు చేయాలి.వేట నిషేధ సమయంలో ఒక్కో కుటుంబానికి రూ.10వేలు జీవన భృతి ఇవ్వాలి.ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ.10లక్షలు నష్టపరిహారం అందించాలి.స్థానిక మత్స్యకార సొసైటీలకు చెరువులు, ఇసుక రీచ్ లు నిర్వహించే అవకాశాన్ని ఇవ్వాలి.నిరుద్యోగ యువకులకు ఆక్వా కల్చర్, టూరిజం శాఖలో ఉద్యోగాలు కల్పించాలి.కార్పొరేషన్ ద్వారా ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు కల్పించాలి.మత్స్యకార మహిళల అభివృద్ధి కోసం మార్కెట్లు, సదుపాయాలు ఏరపాటు చేయాలి.జనాభా ప్రాతిపదికన మాకు చట్టసభల్లో స్థానాలు, సీట్లు కేటాయించాలి.

**గతంలో అందించిన సబ్సిడీలను పునరుద్ధరిస్తాం**

రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి దారుణంగా మోసగించారు.సాక్షాత్తు బిసి సంక్షేమ మంత్రి పేషీల్లో ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేక ఉద్యోగులు పేషీలకు తాళాలు వేశారు.వేట నిషేధ సమయంలో గతంలో అందించిన సబ్సిడీలను పునరుద్ధరిస్తాం. జిఓ 217రద్దుచేసి, చేపలచెరువులను మత్స్యకార సొసైటీలకే కేటాయిస్తాం.మత్స్యకారులకు మార్కెట్లు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం.ప్రమాదంలో చనిపోయిన మత్స్యకారులకు చంద్రన్న బీమా ద్వారా ఆర్థికసాయం అందిస్తాం.ఇళ్లులేని మత్స్యకారులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.

## ఎస్టీ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలి:

### మంగళగిరి గిరిజనులు

ఉండవల్లి సెంటర్ లో మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మాకు ఎస్టీ కమ్యూనిటీ హాలు, మార్కెట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి. మంగళగిరి లేదా తాడేపల్లిలో గిరిజన కళాశాల ఏర్పాటు చేయాలి.ఇల్లు లేని ఎస్టీ వారికి ఇళ్లు నిర్మించాలి. రాజధాని ప్రాంతం లేదా తాడేపల్లిలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్టీల అభివృద్ధికే కేటాయించాలి. గిరిజన పుత్రిక పెళ్లికానుక పథకాన్ని పునరుద్ధరించాలి.ఎస్టీలకు 50ఏళ్లకు పెన్షన్ పునరుద్ధరించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**ఎస్టీ కమ్యూనిటీ హాలు, మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతాం**

జగన్ కు ఎస్టీల ఓట్లపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదు.వైసిపి అధికారంలోకి ఎస్టీలకు చెందాల్సిన రూ.5,355కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు.అధికారంలోకి వచ్చాక తాడేపల్లి - మంగళగిరి నడుమ ఎస్టీ కమ్యూనిటీ హాలు, మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడతాం. గిరిజనులకు గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరిస్తాం. ఇల్లులేని పేద గిరిజనులందరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం.ఎస్టీ కార్పొరేషన్‌ను బలోపేతం చేసివారికి సబ్సిడీపై స్వయం ఉపాధి రుణాలిస్తాం. జనాభానుబట్టి ఈ ప్రాంతంలో గిరిజన కళాశాల, అంబేద్కర్ స్టడీసర్కిల్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తాం.







# అధఃపాతాళంలో ఆంధ్రప్రదేశ్ ఐటీరంగం !

ఐటి రంగం అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ మాటలు కోటలు దాటాయి తప్ప,చేతలు గడప దాటలేదు. రాష్ట్రంలో ఐటి అభివృద్ధి జరిగిపోతుందన్న భ్రమల్లో బ్రతకమని చెబుతున్నారు జగన్ రెడ్డి. ఆయాన ఏలుబడిలో ఐటి అభివృద్ధి ఎక్కడ అని అడిగితె దిక్కులు చూడాల్సిందే. ఐటీ రంగంలో కొత్త పెట్టుబడులు వచ్చిన పరిస్థితి లేదు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంనుంచి లక్షలాది ఐటీ నిపుణులు బెంగుళూరు, చెన్నై, పూణే, హైదరాబాద్ వంటి నగరాల్లోని ఐటి కంపెనీలకు వెళ్లిపోతున్నారు. ఏటా కనీసం లక్షమంది ఇంజనీరింగ్ పూర్తి చేసి బయటకు వస్తున్నావారికి ఉపాధి దొరకడం లేదు. ఇక్కడ కంపెనీ ఏర్పాటు అయితే వారంతా వెనక్కి వచ్చే అవకాశం వున్నది.కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఐటీ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఐటి రంగం అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. ఈ మధ్య ఐటీ ఎగుమతుల్లో కేంద్ర మంత్రి రాజ్యసభలో విడుదల చేసిన ర్యాంకుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పనితీరు పాతాళంలోకి నెట్టబడింది. నాలుగున్నరేళ్ల జగన్ రెడ్డి ఏలుబడిలో ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగం అట్టడుగుకు స్థాయికి దిగజారినట్లు రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు ధృవీకరించాయి. గత నాలుగున్నరేళ్లలో సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో కర్ణాటక మొదటి స్థానంలో నిలవగా, మహారాష్ట్ర రెండవ స్థానం, తెలంగాణ మూడోస్థానం, ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, కేరళ, ఒడిసా రాష్ట్రాలు నిలిచాయి, ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నిలిచిందని, ఏపీ తర్వాత ఛత్తీసగఢ్ ఉందని, బీహార్ కన్నా ఐటీ ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉన్నట్లు తేటతెల్లం అయింది. ప్రభుత్వ చేతకాని తనం వల్లనే ఐటీ ఎగుమతుల్లో రాష్ట్రం పూర్తిగా చతికల పడింది. మా అభివృద్ధి అద్భుతం అని, పరిశ్రమలు, ఐటీ, రంగాల్లో పెట్టుబడులు బారులు తీరుతున్నాయని ముఖ్యమంత్రి, ఐటి మంత్రి చెబుతున్న గొప్పలన్ని డొల్ల అని కేంద్ర గణాంకాలు తేల్చాయి.

గత తెలుగుదేశం ప్రభుత్వం ఐటీ రంగం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది.రాష్ట్ర విభజన కారణంగా ఐటి పరిశ్రమ మొత్తం హైదరాబాద్ లో ఉండిపోయింది. దీంతో కొత్త రాష్ట్రంలో జీరో నుండి ఐటి పరిశ్రమను అభివృద్ధి చేయాల్సి వచ్చింది. ఐటికి ఉన్న ప్రాధాన్యతని, అవసరాన్ని గుర్తించిన అప్పటి సిఎం చంద్రబాబు విద్యావంతుడు, ఐటి రంగంపై అవగాహన ఉన్న లోకేశ్‌ను ఐటి మంత్రిగా నియమించారు. ఐటీ అభివృద్ధి కొరకు అసాధారణ బాధ్యత తలకెత్తుకొన్నలోకేష్ ఐటి రంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.విభజనకు ముందు ఏపీలో చిన్న,చిన్న ఐటి యూనిట్లు మాత్రమే ఉండేవి. కానీ పెద్ద ఐటి కంపెనీలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు తక్కువని అందరూ భావించారు. కానీ అటువంటి పరిస్థితుల్లో ఎలాంటి అభివృద్ధి లేని చోట ఐటి పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు ఐటి మంత్రి లోకేశ్ వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఆయన ఐటి మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కాలికి బలపం కట్టుకొని వివిధ దేశాల్లో పర్యటించి ఐటి పరిశ్రమలు రాష్ట్రానికి రప్పించేందుకు శ్రమించారు. అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరిపి వారికి ఇచ్చే రాయితీలు, కల్పించే సౌకర్యాలు వివరించి పెట్టుబడులను అకర్షించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పలు అంతర్జాతీయ ఐటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ లో కొలువు తీరాయి. ఆనాడు హైదరాబాద్‌లో ఐటి అభివృద్ధికి చంద్రబాబు ఏ విధంగా బలమైన పునాదులు వేసారో, అవిధంగా ఆంధ్రప్రదేశ్ లో ఐటి అభివృద్ధికి లోకేష్ బలమైన పునాదులు వేసారు. రాజధాని లేని రాష్ట్రంలో ఐటీ రంగం అభివృద్ధిలో దూసుకెళ్లడం అందరిని ఆశ్చర్య పరిసింది. కానీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ కంపెనీలు, సంస్థలకు ప్రోత్సాహకాలను నిలిపివేయడం జరిగింది. దీంతో అవి నిలబడ లేక రాష్ట్రం నుండి వెళ్లిపోయాయి. ప్రైవేటు ఐటీ కాంప్లెక్స్‌లు, అనుబంధ సంస్థలు మొత్తం మూతపడ్డాయి.

ఐటి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు అప్పటి ఐటీ మంత్రిగా లోకేశ్ ప్రత్యేక పలు పాలసీలు ప్రకటించారు. దీంతో ఐటి, ఎలక్ట్రానిక్ రంగాలు రాష్ట్రంలో పరుగులు తీశాయి. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ పాలసీ 2014-2020, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ పాలసీ 2014-2020, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్ పాలసీ 2016-2020, సైబర్ సెక్యూరిటీ పాలసీ 2017, టెక్నాలజీ పార్క్ పాలసీ 2017-2020, గ్లోబల్ ఇన్ హౌస్ సెంటర్ పాలసీ 2017-2020 వంటి పాలసీల ద్వారా ఐటి పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహించారు. ఆకర్షణీయమైన పాలసీలు రూపొందించడమే కాకుండా అమలు లోనూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఐటి అభివృద్ధిలో తిరుగులేని విజయాన్ని సాధించారు లోకేశ్. 21 రోజుల్లోనే ఐటి సంస్థల స్థాపనకు అనుమతులు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖపట్టణాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీకి సెంటర్‌గా మార్చడంలోను లోకేశ్ విజయం సాధించారు. విశాఖలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కాండ్యూ మెంట్, ఏఎన్ఎస్ఆర్, గూగుల్ ఎక్స్, హై డేటా సెంటర్ లాంటి పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖలో ఖాళీగా ఉన్న హిల్-1, హిల్-2 నేడు ఐటి కంపెనీలతో నిండిపోయాయి. మిలియన్ టవర్స్ నిర్మాణం వేగంగా సాగింది. విభజనకు ముందు మేధా టవర్స్‌లో 10 కంపెనీలు కూడా లేవు. విజయవాడకు అనుబంధంగా సైబర్ వాడగా అభివృద్ధి చెందుతున్న కేసరపల్లిలో స్టేట్ స్ట్రీట్ హెచ్ సి ఎల్ సర్వీసెస్ కంపెనీ ప్రారంభంతో భవిష్యత్ ఐటి రంగం మహా విస్తరణకు బీజం పడింది.అప్పటివరకు ఖాళీగా ఉన్న గన్నవరం మేధా టవర్స్ ఐటి కంపెనీలతో నిండి పోయింది. 2019 అఖరు నాటికి ఐటీలో లక్ష ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేశారు. అమరావతిని డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. రాష్ట్రంలో అప్పటి వరకు ఐటి రంగంలో వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించారు. ప్రపంచంలో ఫార్చ్యూన్ 500 కంపెనీలలో స్టేట్ స్ట్రీట్ హెచ్ సి ఎల్ సర్వీస్ కంపెనీ ఒకటి. జగన్ అధికారంలోకి వచ్చాక ఆ కంపెనీ వెళ్ళిపోయింది. ఇందులో పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభించేవి.

రాష్ట్రంలో 50కి పైగా ఐటి సంస్థలు, కంపెనీలు ఏర్పాటుకు ముందుకు వచ్చాయి. ఫలితంగా వేలాదిమందికి ఉద్యోగాలు వచ్చేవి .విశాఖ లో డేటా సెంటర్ ఏర్పాటు చేసి దేశానికే ఆంధ్రప్రదేశ్ ఐటి హబ్ గా మార్చాలని ప్రయత్నం చేశారు. రూ.70వేల కోట్లతో అధాని గ్రూపు డేటా సెంటర్ ఏర్పాటు చెయ్యాలని గత ప్రభుత్వం ఒప్పందం చేసుకొన్నది. ఈ డేటా సెంటర్ ద్వారా 25వేల మందికి ప్రత్యక్షంగా, మరో 75 వేల మందికి పరోక్షంగా ఉపాది లభించెవి. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక డేటా సెంటర్ ని వెళ్లగొట్టారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఐటి పార్కులు ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించి. కాకినాడ, విశాఖ పట్నంలలో ఐటి సెజ్‌లు ఏర్పాటుచేశారు. మంగళగిరి లో 22ఎకరాల్లో ఐటి పార్కు, కాపులుప్పాడలో 158 ఎకరాల్లోనూ, వీరపనేని గూడెంలో 148 ఎకరాల్లోనూ, తిరుపతిలో 20ఎకరాల్లోనూ ఐటి పార్కులు ఏర్పాటుకు కృషిచేశారు. ఇవి గాకుండా విశాఖపట్టణం, కాకినాడ, తిరుపతి అనంతపురంలలో నాలుగు ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటుచేశారు. ఈ కేంద్రాల ద్వారా యువతను పెద్ద ఎత్తున సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రపంచవ్యాప్తంగా ఐటి రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నా సాధారణ ఐటి కంపెనీలు గాకుండా ఫిన్ టెక్, బిగ్ డేటా, అనలటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ దిగ్స్ ఇఒటి, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి సేవలు అందిస్తున్న కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. విశాఖలో ఫిన్ టెక్ వ్యాలీని ఏర్పాటుచేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో పిన్ టెక్ రంగంలో పెట్టుబడులు పెట్టలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యల కారణంగా పలు పిన్ టెక్ సంస్థలు పెట్టుబడులు పెట్టాయి.అదానీ డాటా సెంటర్ రూ.70 వేలకోట్లు, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ.15వేలకోట్లు, లులూ గ్రూప్ రూ.2 వేలకోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్, సింగపూర్ స్టార్టప్ సంస్థలు రూ 50 వేలకోట్లు,హెచ్ సి ఎల్,ఐ బి ఎం,పిన్ టెక్,హెచ్ ఎస్ బిసి,విశాఖ రుషి కొండ ఐటీ సెజ్‌లో 14 కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలి పొయ్యాయి. గత ప్రభుత్వం ఐటీ రంగంలో రూ1027.86కోట్ల పెట్టుబడులతో 175 కంపెనీల ద్వారా 2019 మార్చినాటికి 36వేలమందికి ఉద్యోగాలు కల్పించింది.

2019 ఆఖరు నాటికి ఎలక్ట్రానిక్ రంగంలోనూ లక్ష ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5ఎలక్ట్రానిక్ క్లస్టర్ల ఏర్పాటును ప్రతిపాదించారు. విశాఖలో మెడికల్ ఎలక్ట్రానిక్స్, అనంతపురం గుడిపల్లి వద్ద డిఫెన్స్ ఏరోస్పేస్ పిసిబి తయారీ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నెల్లూరు శ్రీ సిటి వద్ద రేణిగుంటలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. నెల్లూరు శ్రీ సిటీ వద్ద రేణిగుంటలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ క్లస్టర్ 1-2లను ఏర్పాటు చేశారు. అంతేగాకుండా ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగం ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంతో రానున్న 3,4 ఏళ్లలో 30వేల కోట్ల పెట్టుబడులతో 60వేల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ2018-2020ని రూపొందించారు. ఎలక్ట్రానిక్ రంగానికి రాష్ట్రాన్ని గమ్యస్థానంగా మార్చాలన్నలక్ష్యంతో పనిచేసారు అప్పటి ఐటీ మంత్రి లోకేష్, అట్లాగే 2014 ముందు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క పోన్ కుడా తయారు అయ్యేది కాదు. కానీ నాలుగేళ్లలో దేశంలో తయారవుతున్న పది సెల్ ఫోన్లలో మూడు ఆంధ్రప్రదేశ్ లోనే తయారయ్యే స్థాయికి ఎదిగింది ఆంధ్రప్రదేశ్. ఎలక్ట్రానిక్స్ ఆటో, డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ తయారీలో ఫాక్స్ కాన్, సెల్ కాన్ డిక్సన్, కార్బన్ ఫోన్ల తయారీ సంస్థలు రాష్ట్రానికి వచ్చాయి. చిత్తూరు జిల్లాలో శ్రీ సిటీలో 7,500ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ ఆటోమొబైల్ యూనిట్ స్థాపనకు భారతదేశంలో అన్ని ప్రదేశాలు చూసిన తరువాత జపాన్ సంస్థ ఇసుజు చివరికి శ్రీ సిటిని ఎంచుకోవడం గమనార్హం.ఇప్పుడు ఫాక్స్ కాన్ కంపెనీని తరిమేసింది జగన్ ప్రభుత్వం.

తిరుపతి వద్ద 150 ఎకరాల్లో ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు కృషి జరిగింది.ఇందులో రోజుకు 10 లక్షల జియో ఫోన్లు, సెటప్ బాక్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను రిలయన్స్ కంపెనీ తయారు చెయ్యాలని, దీని ద్వారా ఒకేచోట 24వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో సెల్ ఫోన్లు, డ్రోన్లు, కంప్యూటర్స్ తయారీ పరిశ్రమల ఏర్పాటుకు లోకేశ్ ఎంతో కృషి చేశారు. విశాఖలో ఏర్పాటుచేసిన డ్రోన్ల తయారీ పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభించింది. ఉద్యోగ నైపుణ్య రంగంలో నవ్యాంధ్ర దేశంలో నెంబర్ వన్ స్థానం వుంది.ఇండియాస్కిల్స్‌వేదికలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడంతో దేశం లోని అన్ని పరిశ్రమలు,సంస్థల దృష్టి ఆంధ్రప్రదేశ్‌పై పడింది. రాష్ట్రంలో యువత భవిష్యత్తు లక్ష్యాలకు ధీటుగా వారిని గుణాత్మకంగా తీర్చిదిద్ది పెద్దఎత్తున వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అప్పటి ఐటి మంత్రి లోకేశ్ అవిరళ కృషి చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుంటూ నూతన సాంకేతిక విప్లవాన్ని పాలనలోను చూపించి ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారు. గత ఐదేళ్ల ప్రగతిపథంలో ఐటి రంగం పరుగులు తీసింది. కానీ దురదృష్టం 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం ఒడి పోయింది. అన్ని రంగాలు నేలమట్టం అయినట్లే,ఐటీ రంగం అభివృద్ధికి వేసిన పునాదులు అన్ని కూలిపోయాయి. 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఐటీ రంగం అద్భుత రీతిలో హైదరాబాద్ ను మించి అభివృద్ధి చెంది ఉండేది.మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే ఐటి రంగం అభివృద్ధి బాటలు పడనున్నాయి.

## అధికార పక్షానికో న్యాయం, ప్రతిపక్షానికో న్యాయమా?

**- ప్రశ్నించిన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండీ రాకేష్**



అమరావతి (చైతన్యరథం): నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించడం అన్యాయమని టీడీపీ రాష్ట్రవాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండీ రాకేష్ మండి పడ్డారు. అధికార పార్టీకో న్యాయం, ప్రతిపక్షానికో న్యాయమా అని గురువారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. వైసీపీ బ్యానర్లను ఉంచి ప్రతిపక్ష పార్టీలకు చెందిన బ్యానర్లను తొలగించడం సమంజసం కాదు. వైసీపీ నాయకుల అడ్డదిడ్డంగా బ్యానర్లు ఏర్పాటు చేసినా స్పందించని మున్సిపల్ ఉద్యోగులు.. లోకేష్ పాదయాత్ర బ్యానర్లు ఏలా తొలగిస్తారు. అక్రమ నిర్మాణాలు తొలగించడం చేతకానివారికి బ్యానర్లు తొలగించడం మాత్రమే చేతవుతుందా. అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మళ్ళీ బ్యానర్లు కడతాం మా సహనాన్ని, ఓర్పుని పరీక్షించాలని చూస్తే ఊరుకునేది లేదని రాకేష్ హెచ్చరించారు.

## ఎమ్మెల్యే కేతిరెడ్డి.. నీ షోలు ఆపి.. గ్రామాల్లో రోడ్ల వైపు చూడు

**- అడుగుకు ఒక గుంతతో ప్రజలు నరకం చూస్తున్నారు**

**- రామాపురం గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం**

**- ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్**



ధర్మవరం (చైతన్యరథం): ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ పేరుతో చేస్తున్న షోలు ఆపి.. ఒకసారి గ్రామాల వైపు చూడాలంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆరోపించారు. తాడిమర్రి మండలం రామాపురం గ్రామంలో భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి మినీ మ్యానిఫెస్టో పథకానికి సంబంధించిన కర పత్రాలు అందజేశారు. సూపర్ సిక్స్‌లో ఉన్న పథకాల గురించి వివరించారు. గ్రామంలో ప్రజలు రోడ్ల పరిస్థితిని శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. తారు రోడ్డు గుంతల మయంగా మారిందని.. వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తమ సమస్యలు వెల్లబుచ్చారు. అలాగే కాల్వ ద్వారా నీటిని ఎత్తిపోసే పథకానికి విద్యుత్ సమస్య తీవ్ర అడ్డంకిగా మారిందన్నారు. దీని వలన పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా సమస్యలు కనిపిస్తున్నాయని.. ఉదయం లేచినప్పటి నుంచి జనం మధ్యనే ఉంటానని చెప్పే ఎమ్మెల్యేకి ఇవన్నీ కనిపించడం లేదా అంటూ నిలదీశారు. గ్రామంలో ఇంత అధ్వాన్నంగా రోడ్లు ఉంటే రాకపోకలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అలాగే ఎత్తిపోతల పథకం అధ్వాన్న స్థితిలోకి వెళ్లిందని.. దీని గురించి పట్టించుకుని ఓపిక అధికారులకు లేదా అంటూ నిలదీశారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని.. చెత్తా చెదారం ఎక్కడిబడితే అక్కడ ఉందన్నారు. ఇంత అధ్వాన్న పాలన సాగిస్తూ.. పైకి అంతా బాగుందని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు అన్ని రకాలు మంచి జరగాలంటే తెలుగు దేశం పార్టీ పాలన మళ్లీ రావాలని శ్రీరామ్ అన్నారు.

## ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొంటున్న వాలంటీర్లు

**చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఫిర్యాదు**



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు పాల్గొంటున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో వాలంటీర్లు వైసీపీ అభ్యర్థులకు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు పంపించిన ఫిర్యాదులో అశోక్‌బాబు తెలిపారు. వార్డు నెం.2 లో వాలంటీర్లు హర్ష, నాగరాజు, ఎం.ఎస్ గౌరమ్మలు ప్రచారంలో పాల్గొన్నారని ఫిర్యాదు చేశారు. అదే జిల్లా, అంగలి మండలం, గరం గ్రామంలో వైసీపీ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్న వాలంటీర్ల ఫోటోలను తన లేఖకు అశోక్‌బాబు జత చేశారు. ఇటువంటి ఘటనలపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నా వాలంటీర్లపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.. ఎన్నికల సంఘం ఆదేశాలను బేఖాతరు చేసిన వాలంటీర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని అశోక్‌బాబు డిమాండ్ చేశారు.

## బ్రోకర్ ధర్మాన మంత్రిగా కొనసాగవచ్చా?

- తన వెంచర్‌లో ప్లాట్లు కొనమని సీనియర్ అధికారులపై మంత్రి ఒత్తిడి
- నివ్వెరపోయిన అధికారులు
- మంత్రి నిర్వాకం అధికార ప్రమాణ ఉల్లంఘన కాదా?



జగన్ రెడ్డి ప్రభుత్వంలోని మంత్రుల వ్యవహారం రోజు రోజుకీ శృతిమించుతోంది. ఎంతో సీనియర్ అయిన రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు విచక్షణను, నీతి నియమాలను నిస్సిగ్గుగా గాలికి వదిలేసి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అవతారం ఎత్తారు.

శ్రీకాకుళంలోని తన సొంత వెంచర్‌లో ఇళ్ల స్థలాలు కొనాలని మంగళవారంనాడు సీనియర్ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ మేరకు ఒక ప్రముఖ దినపత్రికలో వచ్చిన వార్తా కథనం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

26 ఎకరాల్లో చేపట్టిన సొంత వెంచర్‌లో ప్లాట్లు అమ్ముడు పోకపోవడంతో కలవరపడిన ధర్మాన స్థాయి మరచి, రాజ్యాంగ ప్రమాణాలను సైతం ఉల్లంఘించి ఉన్నతాధికారుల సమావేశం ఏర్పాటు చేయించి వారు తన వెంచర్‌లో ప్లాట్లు కొనాలని, విశాఖకు దగ్గరగా ఉండటంతో బాగా ప్రయోజనం కలుగుతుందని, రుణ సౌకర్యం కల్పించడంతోపాటు అన్ని రకాల సహాయం అందజేస్తానని దళారీగా వ్యవహరించారు. సీనియర్ మంత్రిగారు పిలిచారంటే ఏదో ప్రధాన విషయమై ఉంటుందని అధికారులు దస్త్రాలతో రాగా.. మంత్రిగారు నింపాదిగా చిదంబర రహస్యం బయటపెట్టడంతో విస్తుపోవటం అధికారుల వంతైంది.

విశాఖ నుంచి త్వరలో పాలన చేస్తానని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవాలని చూశారు ధర్మాన. విశాఖలో మీరు భూములు కొనలేరని.. దగ్గరలోనే ఉన్న శ్రీకాకుళంలో మీరేకాక మీ మిత్రులతో కూడా ప్లాట్లు కొనిపించవచ్చని మంత్రి నమ్మబలికారు.

సీనియర్ మంత్రి ధర్మాన ఈ బ్రోకరేజ్ నిర్వాకంతో రాజధాని పేరుతో జగన్ రెడ్డి మూడుముక్కలాట అంతరంగం మరోసారి బయటపడిందని పరిశీలకులు అంటున్నారు. తన మంత్రి పదవిని ఎటువంటి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోనని ప్రమాణం చేసిన ధర్మాన అధికారాన్ని అడ్డం పెట్టుకుని రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా దిగజారటం రాజకీయ ఉల్లంఘన కిందికి వస్తుందని నిపుణులు అంటున్నారు.

అటువంటి మంత్రి అధికారంలో కొనసాగటం అనైతికమని, రాజ్యాంగ విరుద్ధమని ధర్మానను మంత్రి మండలి నుంచి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తక్షణమే తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో.. ముఖ్యమంత్రే ప్రధాన దోపిడీదారైతే మంత్రులు కూడా అదే బాటలో నడుస్తారని వారు ఆవేదన వెలుబుచ్చుతున్నారు.

# సోమశిల జలాలు వృధా అవుతుంటే పట్టించుకోరా?

**- అధికార పార్టీ నేతలపై మండిపడ్డ టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

నాయుడుపేట (చైతన్యరథం) గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సోమశిల జలాలకు సంబంధించి.. సుమారు 20 టీఎంసీలకు పైగానే నీరు వృథా చేశారని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. సాగు, తాగునీటి వృథాపై రాష్ట్ర మంత్రులు విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగు నీరు లేకుండా చేస్తున్నారని, మంత్రులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ముత్తుకూరు మండలం వల్లూరు పంచాయతీ వల్లూరు హరిజనవాడ, బండ్లపాలెం హరిజనవాడులో జరిగిన రచ్చబండ, మహాశక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సోమశిల జలాలు వృథా అవుతుంటే మంత్రులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎర్రమట్టి సిలికా సాండ్ చెరువుల్లో మట్టి గ్రావెల్‌తో డబ్బు కట్టలు లెక్కబెట్టుకోవడానికి సమయం సరిపోతుందన్నారు. లస్కర్లకు 17నెలల నుంచి జీతాలు ఇవ్వలేదని సోమిరెడ్డి ఆరోపించారు. వర్షం ద్వారా వచ్చే వరద నీరును వదిలేయడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. కాలువల పొడవునా నీటి వృథా జరుగుతుందని ఆరోపించిన ఆయన, ప్రభుత్వం అందుకు తగిన చర్యలు చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పై నమ్మకం లేక సాగు మానుకుంటున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి



చెరువులను సైతం ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. చెరువులను ధ్వంసం చేసి ఆ మట్టిని లేఅవుట్లకు తరలించడం ద్వారానే వేల కోట్లు సంపాదిస్తున్నారని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూముల్లో అవకతవకలు జరుగుతున్నాయని సోమిరెడ్డి ఆరోపించారు. అసైన్డ్ లాండ్ పట్టాలకు సంబంధించి దళితులు, గిరిజనుల భూములను అధికార పార్టీకి చెందిన నేతలు, ప్రలోభపెడుతూ... తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారికి సహకారం చేసే ఎమ్మార్వో లు, ఆర్డీవోల ఉద్యోగాలు పోయే పరిస్థితులు నెలకొన్నాయని హెచ్చరించారు.

# అడ్డగోలుగా అట్రాసిటీ కేసులు

**వైసీపీ ప్రభుత్వ తీరుపై పవన్ ఆగ్రహం**

విశాఖపట్నం: అట్రాసిటీ కేసులను వైసీపీ సర్కార్ అడ్డగోలుగా వాడుతోందని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ధ్వజమెత్తారు. విశాఖ నగరంలోని దసపల్లా హెూటల్‌లో గురువారం జనసేనాని నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఈ మేరకు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. దువ్వాడలో ఉన్న తమ స్థలాన్ని అమ్మాలంటూ స్థానిక వైసీపీ నేత బలవంతం చేస్తున్నారని, లేదంటే అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నారని పవన్‌కు ఒక బాధితుడు ఫిర్యాదు చేశాడు. దీనిపై పవన్ స్పందించారు. ప్రత్యర్థి పార్టీలను అణచివేడానికి వైసీపీ అట్రాసిటీ కేసులను వాడుతున్నారు. ఈ కేసులను అడ్డం పెట్టుకుని స్థలాలు కబ్జాలు చేస్తున్నారు. అన్యాయం జరిగితే పోరాటం చేయాలి.. లేదంటే తిరగబడాలి. ఉత్తరాంధ్ర విధ్వంసాన్ని అంచెలంచెలుగా చేస్తున్నారు. కరోనా సమయంలో వైసీపీ నేతలు భూములు కొల్లగొట్టారు. బాధితులకు అండగా ఉంటాం అని పవన్ భరోసా ఇచ్చారు.

తనపై పోలీసులు అక్రమంగా కేసు పెట్టారంటూ ఎల్జీ పాలిమర్స్ ఘటనలో కుమార్తెను కోల్పోయిన తల్లి లత.. పవన్‌కు ఫిర్యాదు చేసింది. న్యాయం చేయమని ఆ రోజు గేటు దూకినందుకు కేసు పెట్టారని వాపోయింది. కోటి రూపాయలు ఇచ్చాం కదా? ఎందుకు రెచ్చిపోతున్నారని వైసీపీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ అన్నారని వాపోయింది. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాధగా అనిపించిందని బాధితురాలు వాపోయింది. దీనికి పవన్ స్పందిస్తూ ప్రమాదం జరిగితే వైసీపీ నేతలు వెల కడుతున్నారు. కోటి రూపాయలు ఇచ్చాం కదా? ఇంకా ఏం కావాలి అని మంత్రి, ఎమ్మెల్యేలు అంటారా, అన్నం తినేవారు ఇలా మాట్లాడతారా, బిడ్డ చనిపోయిన కోపంతో గోడ దూకితే తల్లిపై తప్పుడు కేసులు పెడతారా, ఈ అమానుష ఘటనపై సీఎం జగన్ మాట్లాడతారా? 150 మంది సలహాదారులు మాట్లాడతారా, ఇప్పటికైనా బాధితులపై ప్రభుత్వం కేసులు విత్ డ్రా చేసుకోవాలని పవన్ డిమాండ్ చేశారు.

### దివీస్ కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలి

విశాఖలో దివీస్ పరిశ్రమ కాలుష్యం ఎక్కువ అయిందని, దివిస్ కాలుష్యం నుంచి ప్రజలను కాపాడాలని పవన్ అన్నారు. ఉత్తరాంధ్రలో స్పోర్ట్స్ స్కూల్‌ను మూయడం ఏమిటి జగన్.. అని ప్రశ్నించారు. పే అండ్ ప్లే పద్ధతి సరికాదని, స్టేడియంలో ఉచితంగా పిల్లలు ఆడుకునే అవకాశం ఉండాలని పవన్ కల్యాణ్ డిమాండ్



చేశారు. ప్రజల రద్దీని చూస్తే జనవాణి కార్యక్రమాన్ని రెండు, మూడు రోజుల నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

### జగన్‌కు ప్రచార పిచ్చి ఎక్కువైంది

ఏపీలో జనాభాకు సరిపడే స్కూల్స్ కట్టలేదని.. జగన్‌కు ప్రచార పిచ్చి ఎక్కువైందని పవన్ విరుచుకుపడ్డారు. నగరంలో జనసేన జనవాణి కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ.. అరకులోని స్కూల్స్‌లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. అమ్మ ఒడి.. నాన్న ఒడి అంటు న్నారని... పాఠశాలల్లో మౌలిక వసుపాయాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సాలూరు నుంచి పిల్లలు వచ్చి వారి కష్టాలను చెప్పారని.. చాలా బాధగా అనిపించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పాఠశాలలకు పై కప్పులు లేకపోవడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ నాయకులు కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. సీఎం జగన్ పట్టించుకోడని.. ఎస్సీ, ఎస్టీ మంత్రులు పట్టించుకోవాలని హితవుపలికారు. 2019 ఎన్నికల ముందు జగన్ ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చారన్నారని.. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు, ఉద్యోగులకు మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు సంగతి అడిగితే బెదిరిస్తున్నారని.. మంత్రులు బూతులు తిడుతున్నారన్నారు. జగన్ కొత్త ఉద్యోగాలు ఇవ్వలేదని... 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. 2024లో వైసీపీ ప్రభుత్వం రాదు అని పవన్ స్పష్టం చేశారు.

### దివ్యాంగులకు న్యాయం చేస్తా

జనవాణి కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్‌ను దివ్యాంగులు కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను బాధితులు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో న్యాయం చేస్తానని దివ్యాంగులకు జనసేనాని హామీ ఇచ్చారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. అంగవైకల్యం కంటికి కనిపిస్తున్నా.. సర్టిఫికెట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. అయితే సర్టిఫికెట్ ఉన్నప్పటికీ ప్రభుత్వ నుంచి ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. సర్టిఫికెట్ లేని వారు అనేక మంది ఉంటున్నారని.. సర్టిఫికెట్ ఉన్నా కొందరికి న్యాయం జరగడం లేదన్నారు. దివ్యాంగులకు చట్టం ఉందని, అది అమలు కావడం లేదని తెలిపారు. దివ్యాంగులకు ఇబ్బంది పెట్టేవారిని శిక్షించే చట్టం రావాలన్నారు. ప్రభుత్వం కూడా 3వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటోందని జనసేనాని మండిపడ్డారు. సమాజంలో ఇలాంటి వారిని ఆదుకునే వారు ముందుకు రావాలని కోరారు. తాను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దివ్యాంగులను గుండెల్లో పెట్టుకుంటానని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల దగ్గరికి వచ్చేలా చేస్తానని చెప్పారు. విదేశాల్లో దివ్యాంగులను అక్కడి ప్రభుత్వాలు ప్రత్యేకంగా చూస్తాయన్నారు. ఎన్డీఏ మీటింగ్‌కు వెళ్ళినప్పుడు ప్రధానమంత్రితో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు లోన్‌లు ఇచ్చి ఆదుకుంటానని పవన్ హామీ ఇచ్చారు.

# తెలిసీ తప్పులు చేస్తున్న టీటీడీ

**- పర్యావరణహితం కాని స్థలంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన ఎలా చేస్తారు : నీలాయపాలెం విజయ్‌కుమార్ -**

అమరావతి (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నవీ ముంబైలోని ఉల్ వే ప్రాంతంలో రూ.70 కోట్ల వ్యయంతో, వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి 2023 జూన్ 7న శంఖుస్థాపన చేసిందని, సదరు ఆలయ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం పర్యావరణ హితం కాదని తెలిసీ దాన్ని ఎంపిక చేయడంపై టీటీడీ ఏం సమాధానం చెబుతుందని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖలోని రుషికొండపై నిర్మాణాలు చేపడుతూ ఏపీ ప్రభుత్వం నడిచిన దారిలోనే టీటీడీ నడవడం పలు అనుమానాలకు తావిస్తోంద న్నారు. నవీ ముంబైలో శ్రీవారి ఆలయం నిర్మించా లనుకున్న ప్రదేశం పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా ఉందని టీటీడీకి రెండేళ్లక్రితమే తెలుసు. ఎల్ అండ్ టీ సంస్థ చేపట్టాలనుకున్న ఎంటీహెచ్ఎల్ (ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్)కు మడ అడవుల్లోని 16 ఎకరాలను కాస్టింగ్ యార్డ్ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం కేటాయించింది. అదే 16 ఎకరాల్లో 10 ఎకరాలను మహారాష్ట్ర ప్రభుత్వం శ్రీవారి ఆలయ నిర్మాణానికి టీటీడీకి కేటాయించింది. ఆలయ నిర్మాణానికి అవసరమైన భూమిని ఉచితంగా ఇస్తామని, తిరుమల ఆలయాన్ని పోలి ఉండేలా తమ రాష్ట్రంలో నిర్మించే ఆలయం ఉండాలని, అప్పట్లోనే మహారాష్ట్ర సర్కార్ టీటీడీకి షరతు పెట్టింది. మడ అడవుల్లో నిర్మాణాల కోసం ఎల్ అండ్ టీ సంస్థకు కేటాయించిన స్థలాన్నే ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తే దానిపై టీటీడీ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేయలేదు? పర్యావరణ హితం కాని అలాంటి ప్రదేశంలో నిర్మాణాలు చేపట్టడం సీ.ఆర్.జెడ్ (కోస్టల్ రెగ్యులేషన్ జోన్) చట్టం నిబంధనలకు విరుద్ధం. నిర్మాణం పూర్తయిన తరువాత ఎవరైనా దీనిపై కోర్టులకు వెళితే, టీటీడీకి వ్యతిరేకంగా తీర్పు రావటం ఖాయం. అలాంటి పరిస్థితి వస్తే జరిగే ఆర్థిక నష్టానికి టీటీడీ బాధ్యత వహిస్తుందా? పర్యావరణ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీవారి ఆలయ నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. మడఅటవీ ప్రాంతంలో ఆలయ నిర్మాణం చేపట్టడానికి వీల్లేదని మహారాష్ట్రలోని స్థానిక మీడియాలో కూడా వార్తలు వచ్చాయి. ఇవన్నీ తమకు తెలియదన్నట్లే టీటీడీ వ్యవహరిస్తోందని విజయ్ కుమార్ విమర్శించారు.



### ఆ స్థలం పర్యావరణానికి అనుకూలం కాదని టీటీడీకి తెలియదా?

ముంబైలో నిర్మించాలనుకున్న శ్రీవారి ఆలయ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదులు.. తలెత్తిన అడ్డంకులపై ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు పొందిన టీటీడీ ఎలా స్పందిస్తుందని విజయ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన అభ్యంతరాలతో గతంలో ఆలయ నిర్మాణానికి కేటాయించిన 40వేల చదరపు అడుగుల్లో కాకుండా, కేవలం 11, 595 చదరపు అడుగుల్లో మాత్రమే నిర్మించాలని మహారాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ధార్మిక సంస్థ టీటీడీ ఇలా అడ్డగోలుగా పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా మహారాష్ట్రలో స్వామి ఆలయ నిర్మాణానికి ఎందుకు పూనుకుంది. తిరుమలలో ప్లాస్టిక్ వాడకం నిషేధమని చెప్పే టీటీడీ, ముంబై ఆలయ నిర్మాణంలో ఎందుకు పర్యావరణ హితంగా వ్యవహరించలేకపోయింది? టీటీడీ నిర్ణయాన్ని ఏ న్యాయస్థానం సమర్థించదు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అయితే నిస్సందేహంగా టీటీడీ నిర్ణయాన్ని తిరస్కరిస్తుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని ఇష్టమొచ్చినట్టు రుషికొండలో నిర్మాణాలు చేపడుతున్నారు. అలానే తూర్పు గోదావరి జిల్లాలో మడ అటవీ ప్రాంతంలోనే పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చారు. ఏపీలో సాగినట్టే ఇతర రాష్ట్రాల్లో కూడా తమ ఆటలు సాగుతాయని రాష్ట్రప్రభుత్వం, టీటీడీ భావించాయా అని విజయ్ కుమార్ నిలదీశారు.

### గుడ్డిగా ఎందుకు ముందుకెళ్లారు?

ఇంట్లో ఈగలమోత.. బయట పల్లకీల మోత అన్నట్టుగా స్వయంగా తిరుమల క్షేత్రంలో భక్తులకు రక్షణ లేకుండా పోయింది.. దానికి తోడు బయటి రాష్ట్రాల్లో ఇలాంటి పరువు తక్కువ పనులతో మరింతగా స్వామివారి పవిత్రతను మంటగలిపేలా టీటీడీ వ్యవహరించడాన్ని ఏమనా లని విజయ్ కుమార్ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని అమరావతి ప్రాంతంలో తిరుమల ఆలయాన్ని ముమ్మూర్తులా పోలిఉండేలా శ్రీవారి ఆలయం నిర్మాణం కోసం 150 ఎకరాలు కేటాయించింది. ఆ ప్రాంతంలో ఆలయ నిర్మాణం చేపట్టడానికి ఇష్టపడని జగన్ సర్కార్, ఎక్కడో రాష్ట్రం కాని రాష్ట్రంలో ఆలయాల నిర్మాణం చేపట్టి, అప్రదిష్ట పాలు కావడం సిగ్గుచేటు. ముంబైలో నిర్మించాలనుకున్న శ్రీవారి ఆలయాన్ని ఆగమ శాస్త్రం ప్రకారమే టీటీడీ నిర్మిస్తోందా? రూ.70కోట్లతో ఆలయం నిర్మించాక, అప్పుడు పర్యావరణ నిబంధనలు అడ్డువచ్చి నిర్మాణాన్ని నిలిపేస్తే టీటీడీ ఏం చేసేది? మహారాష్ట్ర ప్రభుత్వం ఆలయ నిర్మాణానికి ఇచ్చిన భూమి పర్యావరణ హితంకాదని తెలిసీ టీటీడీ గుడ్డిగా ఎందుకు ముందుకెళ్లిందని విజయ్ కుమార్ ప్రశ్నించారు.

### టీటీడీ ఎక్కడో ఆలయాలు నిర్మించి స్వామివారి కీర్తిప్రతిష్ఠలు పెంచుతుందా?

తిరుమల కొండపై వన్యమృగాలు తిరుగుతూ భక్తులపై దాడిచేస్తుంటే వారిని కాపాడటం చేతగాని ఈ ప్రభుత్వం, టీటీడీ విభాగం కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటోందని ప్రశ్నించారు విమర్శించారు. కొత్తగా వచ్చిన టీటీడీ చైర్మన్ ఈ నాలుగైదు ఏళ్లలోనే తిరుమల గిరుల రూపురేఖలు మారిపోయాయన్నట్టు నిస్సిగ్గుగా కట్టుకథలు చెబుతున్నారు. శేషాచలం అడవులు గతంలో ఎలా ఉన్నాయో.. ఇప్పుడూ అలానే ఉన్నాయి. అడవుల్లోకి చొరబడి, అక్కడి ప్రకృతి సంపదను కొల్లగొడుతుండటంతో, తమ మనుగడకు ప్రమాదం వాటిల్లుతోందన్న భయంతో వన్యమృగాలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ విషయంపై స్పందిస్తే, ఎక్కడ తమ ప్రభుత్వం సాగిస్తున్న వనరుల దోపిడీ బయటపడుతుందో అన్న భయంతో టీటీడీ చైర్మన్ వన్యప్రాణుల సంచారంపై వక్రభాష్యాలు చెబుతున్నారు. ముంబైలో నిర్మించే శ్రీవారి ఆలయంపై పెట్టిన శ్రద్ధలో సగం కూడా తిరుమలకు వచ్చే భక్తుల రక్షణపై పెట్టలేకపోవడం నిజంగా దురదృష్టకరం. దేవదేవుడి ఆవాసమైన తిరుమల క్షేత్రంలో సంచరించే వన్యమృగాలను రక్షించలేని టీటీడీ, ఎక్కడో రాష్ట్రంకాని రాష్ట్రంలో స్వామి వారి ఆలయాలు నిర్మించి శ్రీవారి కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపచేస్తుందా? చిన్నారి బలైపోయినా టీటీడీలో, ప్రభుత్వంలో చలనం లేదంటే అంతకంటే సిగ్గుచేటు మరోటి ఉంటుందా?" అని విజయ్ కుమార్ ఎద్దేవా చేశారు.

# గంగవరం పోర్టు ముట్టడి ఉద్రిక్తం

**- పోలీసులు, కార్మికుల మధ్య తోపులాట, పలువురికి గాయాలు**
**- కార్మికులు, నిర్వాసితుల ఆందోళనతో దిగి వచ్చిన యాజమాన్యం**

విశాఖ: విశాఖ నగరంలోని అదానీ గంగవరం పోర్టు కార్మికులు, నిర్వాసితుల ఆందోళనతో యాజమాన్యం దిగి వచ్చింది. కార్మికుల డిమాండ్లకు రాత పూర్వక హామీ ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. అదానీ పోర్ట్ యాజమాన్యంతో జరిపిన చర్చల గురించి మీడియాకు, కార్మికులకు ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ వెల్లడించారు. ప్రతీ కార్మిక కుటుంబానికి వన్ టైం పేమెంట్ కింద రూ.10 వేలు వెంటనే చెల్లించే విధంగా యాజమాన్యం అంగీకరించింది. వార్షిక ఇంక్రిమెంట్ ఐదు శాతంతో పాటు అదనంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి ప్రతీ కార్మికునికి వెయ్యి రూపాయలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. డెత్ బెనిఫిట్స్ కింద ఈఎస్ఐ నిబంధనల మేరకు రూ.25 లక్షలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. తొలగించిన ఐదుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేందుకు పోర్టు యాజమాన్యం అంగీకరించింది. అదానీ యాజమాన్యం రాక ముందు తొలగించిన ఇద్దరు కార్మికులను మాత్రం తీసుకునేందుకు అంగీకరించలేదు. అలాగే దీక్షలు చేస్తున్న సమయానికి జీతాలు ఇచ్చేందుకు కూడా యాజమాన్యం అంగీకరించలేదు. యాజమాన్యంతో సంబంధం లేకుండా ప్రభుత్వ హామీలతో బ్యాంకు రుణాలకు ఆర్డీవో హామీ ఇచ్చారు. యాజమాన్య హామీలను కార్మికులకు ఆర్డీవో వివరించారు. అదానీ గంగవరం పోర్టులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని, తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కార్మిక సంఘం నేతలు గురువారం పోర్టు ముట్టడికి పిలుపునిచ్చారు. వేతనాలు పెంచాలంటూ విశాఖపట్నం జిల్లా గంగవరం పోర్ట్ ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు



గురువారం పోర్ట్ బంద్ కు పిలుపునిచ్చారు. పోర్ట్ బంద్ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, నిర్వాసితులు, అఖిల పక్ష నేతలు ఉదయం పోర్టు వద్దకు చేరుకున్నారు. కార్మికుల బంద్ పిలుపుతో పోర్టు ముందు పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. గేటుకు ఇరువైపులా భారీ ఇనుప కంచె వేసి కార్మికులు లోపలికి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోర్టువైపుకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. పోర్టు ప్రధాన ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీసులకి మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ దాడుల్లో పది మంది పోలీసులకు గాయాలయ్యాయి. పలువురు కార్మికులకు కూడా గాయాలయ్యాయి. పలువురు మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు. గాజువాక సీఐ కాలికి ముల్ల కంచె దిగగా.. ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. పోర్టు వద్ద బ్యారికేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేసేందుకు యత్నించారు. ఈ సందర్భంగా పలువురు ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## దోపిడీ, విధ్వంసక చక్రవర్తికి ప్రజల నీరాజనమా?

**- సర్వేల తీరుపై సర్వత్రా విస్మయం**

మూడు, నాలుగు నెలలకు ఒకసారి లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ప్రజాభిప్రాయ సర్వే చేపడుతున్న జాతీయ ఆంగ్ల మీడియా సంస్థ బుధవారం వెల్లడించిన ఫలితాలను ఉటంకిస్తూ.. రానున్న లోక్ సభ ఎన్నికల్లో అధికార వైసీపీ మరోసారి ప్రభంజనం సృష్టిస్తుందని వైసీపీ గణం చంకలు గుద్దుకుంటోంది.

రాష్ట్రంలో జగన్ రెడ్డి కొనసాగిస్తున్న అవినీతి, అసమర్థ, అవగాహనా రాహిత్య, అహంకార, విధ్వంసకర పాలనను ప్రజలు తీవ్రంగా నిరసిస్తుండటంతో అధికారం కోల్పోవడం తప్పదనే నిర్వేదానికి గురైన జగన్ శిబిరం ఈ ప్రశ్నార్థక సర్వే ఫలితాలతో తమ అనుచర గణంలో ఉత్సాహాన్ని నింపడానికి ప్రయత్నిస్తోందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కొద్ది నెలల క్రితం గడప గడపకు మన ప్రభుత్వం పేరిట జగన్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో అధికార ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడటంతో... దీంతో ఆ కార్యక్రమానికి వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడాన్ని తీవ్రంగా పరిగణించిన జగన్ రెడ్డి అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో సీట్లు ఇవ్వనని బెదిరించిన వాస్తవాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. కనీసం 60, 70 మంది ప్రస్తుత ఎమ్మెల్యేలకు సీట్లు ఉండవని మొదట సూచించిన జగన్ రెడ్డి చివరకు కనీసం పాతిక మందినన్నా మార్చాల్సి ఉంటుందని ప్రాధేయపడ్డ వైనాన్ని కూడా వారు గుర్తు చేశారు. ఈ వాస్తవ నేపథ్యంలో అధికార వైసీపీ ఏ విధంగా చూసినా గౌరవ ప్రదమైన సీట్లు కూడా గెలుచుకోలేదని వారంటున్నారు.

ఈ తాజా సర్వే ఫలితాలను వెల్లడించిన ఆంగ్ల టీవీ ఛానల్ సోదర సంస్థతో జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రచారం కోసం మూడేళ్లక్రితం రూ.8 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని ఓటమి నుంచి గట్టెక్కడానికి అమలు పరిచే వ్యూహాల్లో ఇటువంటి సర్వేలు జరిపించడం ఒక భాగమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

జగన్ రెడ్డి పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదని... 2019 ఎన్నికల్లో జగన్ రెడ్డి అసలు రూపమేంటో తెలియని ప్రజలు... ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ చేసిన ఆయన విజ్ఞప్తితో ఓట్లు వేశారని... ఈ నాలుగేళ్లకు పైగా సైకో జగన్ రెడ్డి వికృత మానసికత ప్రజలకు పూర్తిగా అర్థమైందని .. ఆయన్ని భారీ స్థాయిలో ప్రజలు తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారని విశ్లేషకులు అంటున్నారు.

## అభివృద్ధి పేరుతో విగ్రహాలు తొలగించడం దారుణం

**- నందిగామలో ఆందోళన చేపట్టిన టీడీపీ నేతలు**



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు ఉద్రిక్తతకు దారితీసాయి. రోడ్డు విస్తరణకు అడ్డంగా వున్నాయంటూ గాంధీ సెంటర్‌లోని విగ్రహాలను తొలగించడానికి ప్రయత్నించడంతో ఒక్కసారిగా అలజడి రేగింది. రాజకీయ నాయకులు, మహనీయుల విగ్రహాలను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. పోలీసులు అడ్డుకోవడంతో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అర్ధరాత్రి రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. నందిగామ గాంధీ సెంటర్లోని విగ్రహాలను అర్ధరాత్రి నందిగామ పురపాలక కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో అనైతికంగా తొలగించడం దుర్మార్గమని తంగిరాల సౌమ్య అధ్వర్యంలో టీడీపీ నేతలు గురువారం మరోసారి ఆందోళనకు దిగారు. దేశ నాయకుల విగ్రహాలను రోడ్ల విస్తరణ పేరుతో తొలగించి ఒకవైపు నిర్మించడం ప్రభుత్వ వివక్షతకు అద్దం పడుతుందన్నారు. అధికారపార్టీ నేతల అగడాలను ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, ఎంతో ప్రాముఖ్యత, చరిత్ర కలిగిన గాంధీ సెంటర్లోని గాంధీ విగ్రహాని సైతం తొలగించడం దారుణని మండిపడ్డారు. సూర్యచంద్రులు ఉన్నంతవరకు నందిగామ నియోజకవర్గం దేవినేని వెంకటరమణ, తంగిరాల ప్రభాకర్‌రావుని నందిగామ నియోజకవర్గ ప్రజల మనసుల్లోంచి చెరిపివేయలేరని పెరికలపాడు మన్నె సాల్విక అన్నారు. వచ్చే ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గ ప్రజలు వైసీపీ నేతలకు గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

## నందిగామలో ఉద్రిక్త పరిస్థితి

- అడుగడుగునా పోలీసు బలగాల మోహరింపు
- సౌమ్యను గృహనిర్బంధం చేసిన పోలీసులు



నందిగామ (చైతన్యరథం) : జాతీయ రాష్ట్రస్థాయి నేతల విగ్రహాలను నందిగామ మున్సిపల్ కార్యాలయం టాయిలెట్స్ వద్ద పడవేసి నేతల విగ్రహాలను అవమానించిన తీరును ఖండిస్తూ రోడ్డుపై కూర్చుని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నిరసన వ్యక్తం చేశారు. టీడీపీ శ్రేణులు మరియు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుతో కలసి మున్సిపల్ కమిషనర్‌కి విగ్రహాలను సముచిత స్థానంలో ఉంచాలని వినతి పత్రం అందజేయడానికి బయలుదేరిన తంగిరాల సౌమ్యను బయటకు వెళ్ళనివ్వకుండా పోలీసులు గృహనిర్బంధం చేశారు. అయిన ఆమె పోలీసులను దాటుకొని పరుగులు తీస్తూ మున్సిపల్ కార్యాలయంకు బయలుదేరి వెళ్లారు. ఎక్కడికక్కడ పోలీసులు పహారా కాస్తూ తెదేపా శ్రేణులను నిర్బంధించడంతో పాటు, విగ్రహాలను సముచిత స్థాణంలో ఉంచాలని రోడ్డుపై కూర్చుని ఆమె  నిరసన వ్యక్తం చేశారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతలు



గన్నవరం (చైతన్యరథం) : నారా లోకేష్  చేపట్టిన యువ గళం పాదయాత్ర 22వ తేదిన గన్నవరం నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో సభా ప్రాంగణ ఏర్పాట్లను దగ్గర నుండి పర్యవేక్షించిన కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు, వీరితో పాటుగా గన్నవరం మండల పార్టీ అధ్యక్షులు జాస్తీ వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల పార్టీ ప్రెసిడెంట్ అళ్ల రామకృష్ణ రెడ్డి,మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ విజయవాడ రూరల్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోనేరు సందీప్, జూపల్లి సురేష్ , అభియాస్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ బలపరిచిన వార్డు మెంబర్‌ను గెలిపించాలి



బొమ్మిరెడ్డిపల్లె (చైతన్యరథం) :పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డి పల్లె గ్రామం నందు మూడవ వార్డు మెంబరుగా కోదండపాణిని గెలిపించాలని బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో మూడో వార్డులో ఇంటింటికి తిరిగి పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్చి శ్యామ్ కుమార్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం సీనియర్ నాయకులు సుబ్బ రాయుడు వెల్దుర్తి మండల కన్వీనర్ బలరాం గౌడ్, నాగేశ్వర్ రెడ్డి, పుల్లయ్య జయరాముడు, మాజీ జడ్పీటీసి విజయ్య, లక్ష్మీరెడ్డి, సుధాకర్ గౌడ్, వీరభద్రుడు, బజారప్ప, రామచంద్ర, శేశిధర్ యువనాయకులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రతీఅడుగు ప్రజలకోసం" కార్యక్రమం విజయవంతం చేయండి



విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయితీలో విడవలూరు మండల తెలుగుదేశం పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో శుక్రవారం 18 వ తేదీ ఉదయం 9 గంటల నుండి కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి 'ప్రతీ అడుగు ప్రజలకోసం' కార్యక్రమం ప్రారంభిస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# కార్పొరేట్ వైద్యశాలగా మారిపోతున్న స్విమ్స్ వైద్యశాల

- టీటీడీ స్వాధీనం చేసుకున్నప్పటి నుండి డబ్బులు కోసం పేదల్ని వేధిస్తున్నారు!
- వ్యాపార దృక్పథంతో పనిచేస్తున్న స్విమ్స్ అధికారులు!
- ప్రాణదానం ట్రస్ట్ నిధుల పైన శ్వేత పత్రం విడుదల చేయాలి




చిత్తూరు (చైతన్యరథం): రాయలసీమకే కాకుండా రాష్ట్రానికే తలమానికమైన శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) వైద్యశాల రోజురోజుకి వ్యాపార సంస్థలాగా, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్నా, సూపర్ మార్కెట్ లాగా తయారయిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. పేద రోగులకి ఉపయోగపడు తుందని నాడు విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు రాయలసీమలో (స్విమ్స్) వైద్య విజ్ఞాన సంస్థ ఏర్పాటు చేస్తే. ఈరోజు ఈ సంస్థ పూర్తిగా వ్యాపార దృక్పథంతో పేదల్ని వేధించుకుని తింటుంది. ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వారు స్విమ్స్‌ని స్వాధీనం చేసుకున్న తర్వాత ఈ యొక్క వ్యాపార దృక్పథం మరింత పెరిగిపోయింది. డబ్బులు కట్టమని పేద రోగుల్ని వేధించుకుని తింటున్నారు. అడ్మిషన్లు నుండి డిశ్చార్జ్ వరకు ప్రతినిత్యం డబ్బు! డబ్బు! అని వేధించుకొని తింటున్నారని ధ్వజమెత్తారు. టీటీడీ స్విమ్స్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత చేసినటువంటి అభివృద్ధి పనులు పైన శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అని ప్రశ్నిస్తున్నాం? కొత్తగా కొనుగోలు చేసిన పరికరాలు ఏమిటి? ఉచితంగా ఏ సేవలందిస్తున్నారు? అని తెలుగుదేశం నాయకులు ప్రశ్నించారు? గాని ట్రామా కేర్ సెంటర్ గాని, నూతన విభాగాలు గాని, ఏర్పాటు చేసిన దాఖలాలు ఉన్నాయా? అని సూటిగా టీడీపీ నాయకులు ప్రశ్నించారు? స్కానింగ్, పరీక్షలకు వేల రూపాయలు గుంజుతున్నారని అన్నారు. తెలుగుదేశం హయాంలో నిధులు సమీకరణకు సంబంధించి వివరాలు, పేదలకు లబ్ధిదారులకు,అందించిన సేవలు యొక్క వివరాలు పూర్తిగా అన్లైన్లో పెట్టాము. ప్రాణ ధనం ట్రస్ట్ ద్వారా 2016 వరకు 14,662 మంది పేదలకు సహాయం అందించాం. 2016 వరకు, పేదల కోసం ప్రాణదానం ట్రస్ట్ నుండి 57 కోట్ల 25 లక్షలు ఖర్చుపెట్టడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి పాలకమండలి గాని ప్రభుత్వంగాని ప్రాణదానం ట్రస్ట్ కి ఎంత నిధులు వచ్చింది? ఎంతమంది పేద రోగులకు సహాయం అందించారు? ఎంత ఖర్చు పెట్టారు? అనే విషయం పైన శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని నిలదీశారు.

## భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి



- మహాశక్తి కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలి

గుంటూరు (చైతన్యరథం) : మహానాడు వేదికగా విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల వలన ప్రజలకు జరిగే మేలు గురించి శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టాలని గుంటూరు తూర్పు నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెల మూడి రవీంద్ర సూచించారు. గురువారం గుంటూరులో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి అధ్వర్యంలో నియోజ కవర్గ స్థాయి అంగన్వాడీ అనుబంధ విభాగ కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని, భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా చేపట్టాల న్నారు. ముఖ్యంగా మహాశక్తి పథకంలో మహిళలకు అందించబోయే సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు, రూరల్ ప్రాంతా ల్లో ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకా ల గురించి తెలియజేయాలన్నారు. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే  లక్ష్యంగా పనిచే యాలని కోవెలమూడి రవీంద్ర సూచిం చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ అంగ న్వాడీ అధ్యక్షురాలు చెంబేటి మణికుమారి, నాగలక్ష్మి, సాయికుమారి, రామాను జమ్మ, అరుణ, మమత, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్ మార్పు... మండిపడ్డ అభ్యర్థులు

- బాధితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



సంతబొమ్మాళి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా సంత బొమ్మాళిలో ఎన్నికల అధికారుల వ్యవహారశైలి దారుణంగా మారింది. అధికారుల తీరుతో బ్యాలెట్ పత్రాల్లో గుర్తులు మారిపోయాయి. సర్పంచ్ ఎన్నికలకు కేటాయించాల్సిన గుర్తులను వార్డు మెంబర్ ఎన్నికకు కేటాయించారు. మరికొద్ది గంటల్లో ఎన్నిక మొదలు కాబోతున్న తరుణంలో ఇటువంటి ఘటన చోటుచేసుకోవడంపై అభ్యర్థులు అవాక్కు అయ్యారు. ప్రచారం ముగిసిన అనంతరం అభ్యర్థులకు కేటాయించిన బ్యాలెట్ పత్రాలు మారిపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. సంతబొమ్మాళి గ్రామపంచాయతీ 10వ వార్డుకు ఇరువురు అభ్యర్థులు పోటీలో నిలువగా ఫామ్ -9 ద్వారా వారికి అధికారులు మంచం, కత్తెర గుర్తులు కేటాయించారు. అయితే మొదటిసారి కేటాయించిన గుర్తులు మార్చుతూ గురువారం అధికారులు మరోసారి ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## సాగునీరు అందించాలని పంట పొలాలలో భైఠాయించి నిరసన వ్యక్తం చేసిన నల్లమిల్లి



పెదపూడి (చైతన్యరథం) :కాకినాడ జిల్లా పెదపూడి మండలం ఆయకట్టులో బీడులు వారిన వరి పంట పొలాలలో బైఠాయించి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి, పెదపూడి మండల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ,రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి గంగాధర్ చౌదరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, తూర్పుగోదావరి జిల్లా కోశాధి కారి సాన శ్రీను,రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి వరప్రసాద్, ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ దత్తుడు, అనపర్తి నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు అప్పన్న, బుజ్జి, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి,కర్రి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, ఎంపీటీసీ అన్నవరం, సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ శివన్నారాయణ,అనపర్తి నియో జకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు శివ,గ్రామ శాఖ అధ్యక్షులు అమ్మన్న చౌదరి, కొండ, నల్లబ్బు, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యపై తెలుగుయువత వినూత్న నిరసన



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ పాలనలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై గుంటూరు జిల్లా తెలుగుయువత నేతలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర సాగుతున్న మంగళగిరి ప్రాంతంలో విద్యార్థులకు భవిష్యత్ గురించి సందేశమిస్తూ భారీ హాట్ ఎయిర్ బెలూన్ గాలిలో ఎగురవేశారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ భారీ హాట్ ఎయిర్ బెలూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## యువగళం బహిరంగ సభను విజయవంతం చేయండి

**- టీడీపీ నేత ఆళ్ళ గోపాలకృష్ణారావు పిలుపు**



గుడివాడ (చైతన్యరథం): ఈనెల 19,20,21,22 తేదీలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో జరిగే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర, ఈనెల 22న గన్నవరంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లాలోని సాగునీటి సంఘాల ప్రతినిధులకు, రైతులకు సీనియర్ తెలుగుదేశంపార్టీ నేత సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పిలుపునిచ్చారు.

## కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో 30వ డివిజన్ చంద్రబాబు నగర్‌కు చెందిన వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము ,లక్ష్మణ్ ఆధ్వర్యంలో పెద్దోడు, ఢిల్లీ బాబు, ఏసు మరియు వారి మిత్రబృందం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు.

ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి 2024 సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోటంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య , టీడీపీ నాయకులు తాటి వెంకటేశ్వరరావు, నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ కూకటి హరి బాబు, మన్నేపల్లి రఘు, యానాదయ్య, ఆషిక్, శ్రీనివాసులు రెడ్డి, మస్తాన్ నాయుడు, ఖాదర్ బాషా ,మహేష్,వెంకటలక్ష్మి, రమణయ్య, అయ్యప్ప, అజయ్, సురేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## బడేటి ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం



ఏలూరు (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశానుసారం, తెలుగుదేశం పార్టీ చేపట్టిన మహాశక్తి కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టో నందు మహిళల కొరకు ప్రకటించిన పథకాలను స్థానిక 27, 28 ఉమ్మడి డివిజన్ల నందు ఇంటింటికి తిరిగి మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 27, 28 వ డివిజన్ ఇంచార్జిలు తంగిరాల అరుణ సురేష్, యడ్లపల్లి శివ , అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగరాజు,బెల్లం అచ్చయమ్మ, మహాశక్తి టీం లీడర్స్ జగని సంతోషి,కిల్లి జ్యోతి, వేల్పుల అరుణ మరియు టౌన్ మహిళా నాయకులు, కార్యకర్తలు ,పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ - 66వ వ్యవస్థాపక దినోత్సవం (సేవ్ జర్నలిజం) దినోత్సవం సంధర్భంగా జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు, ప్రభుత్వ వైఖరిపై కర్నూలు నగరంలోని మౌర్యా ఇన్ సందు నిర్వహించిన అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశమునకు కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.టి.నాయుడు హాజరయ్యారు.**

### మంత్రి రజిని అవినీతిపై

# రాష్ట్రం మొత్తం కోడై కూస్తోంది

- దోచేసిన సొమ్ముతో విశాఖలో అసైన్డ్ భూములు కొంటున్నారు
- వైద్యారోగ్యశాఖను పూర్తిగా భ్రష్టుపట్టించారు

: ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): మంత్రి రజిని అవినీతి చిట్టాకు లెక్కే లేదని.. ఇంకా ఎంత దోచుకుంటారో తెలియదని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. వైద్యారోగ్యశాఖ మొత్తాన్ని అవినీతి మయం చేసి పూర్తిగా భ్రష్టుపట్టించారని ప్రత్తిపాటి మండిపడ్డారు. దోచేసిన సొమ్ముతో విశాఖలో అసైన్డ్ భూములు కొంటున్నారని ఆరోపించారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ మంత్రి రజిని సహకారంతోనే చిలకలూరిపేట పురపాలికలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాధనాన్ని మంత్రి రజిని సొంతానికి వాడు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి రజిని అవినీతిపై రాష్ట్రం మొత్తం కోడై కూస్తోందని.. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని.. చిలకలూరిపేట పురపాలికను ఆమె కుటుంబీకులు ధనార్జనకు కేంద్రంగా మార్చుకున్నారని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో సహజ వనరులు మొత్తం కొల్లగొడుతున్నారని ఆరోపిం చారు. వైద్యారోగ్య శాఖలో పోస్టుల భర్తీ నుంచి బదిలీల వరకు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారని.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీసం మందులు కూడా అందుబాటులో ఉండట్లేద న్నారు. ఇటీవల నెల్లూరులో ఒక్కరోజే 8 మంది మృతి చెందారని తెలిపారు. వైద్యారోగ్య శాఖలో ఏ పని కావాలన్నా చేయి తడపాల్సిన పరిస్థితి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిలక లూరిపేట నియోజకవర్గంలో భూవివాదం ఉన్న చోటల్లా తలదూర్చి సెటిల్ మెంట్లు చేస్తున్నారని.. కుటుంబీకులను ముందు పెట్టి మొత్తం వ్యవ హారాలను చక్కబెడుతున్నారు ప్రత్తిపాటి వ్యాఖ్యా నించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీని అవి నీతికి అడ్డాగా మార్చారని.. పనులు చేయకుండానే రూ.2.70 కోట్ల బిల్లులు చేసుకు న్నారని విమర్శించారు. మంత్రి రజిని చర్యలతో చిలకలూరిపేట పుర ఆదాయానికి భారీగా గండి పడుతుందని అన్నారు. మున్సిపల్ కార్యాలయం లో పొరుగు సేవల సిబ్బంది మొత్తం రజిని కుటుంబీకులేనని.. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ రెన్యువల్ లోనూ భారీ అవినీతి జరిగిందని.. అద్దెల ద్వారా పురపాలికకు రావాల్సిన రూ.70-80 లక్షలు స్వాహా చేశారని.. కాలపరిమితి ముగిసిన దుకాణాలకు రెన్యువల్ చేసినందుకు గాను ఒక్కో దుకాణం నుంచి రూ.3 లక్షల చొప్పున లంచం వసూలు చేశారని ఆరోపించారు.

## సంవత్సరం పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ ఆరోగ్య రథం



హిందూపురం (చైతన్యరథం) : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ హిందూపురం ప్రజల కోసం ఆరోగ్య సేవలు అందించాలని ప్రారంభించిన యన్ టి ఆర్ ఆరోగ్య రథం ప్రారంభించి నేటితో మొదటి సంవత్సరం పూర్తి చేసుకుంది. ఇదే క్రమంలో గురువారం లేపాక్షి మండలం చోళసముద్రం పంచాయతీ నాగనిపల్లి గ్రామంలో ఆరోగ్యరథం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం కోసం సొంత నిధులతో నెలకు 14 లక్షలు (14,00000) చొప్పున సంవత్సరానికి దాదాపు ఒక కోటి యాభై లక్షలు (1,50,00000) రూపాయలు సొంత నిధులతో ప్రజల కోసం ఖర్చు చేశారన్నారు. వారు ఎక్కడున్నా నియోజకవర్గ ప్రజల బాగోగుల గురించి ఆలోచన చేస్తారని కొనియాడారు. తరువాత ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల అధ్యక్షులు ఈ జయప్ప అధ్వర్యంలో కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. గ్రామస్తులు నందమూరి బాలకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి, డీలర్ నరసప్ప, గ్రామస్తులు, ఆరోగ్య రథం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**- భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారం కార్యక్రమం చేపట్టిన కోట్ల సుజాతమ్మ**



ఆలూరు (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెట్టాలంటే అది చంద్రబాబు వల్లే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోట్ల సుజాతమ్మ వ్యాఖ్యానించారు. ఆలూరు లోని హొళగుంద మండలంలోని బొమ్మగుండనహళ్లి గ్రామంలో చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి టీడీపీ మిని మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, 2024 ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మ గుండనహళ్లి గ్రామ టీడీపీ నాయకులు, తెలుగుయువత నేతలు పాల్గొన్నారు.

### బోడపాడు గ్రామంలో

## మహాశక్తి కార్యక్రమం



మార్కాపురం (చైతన్యరథం): మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం మండలం బోడపాడు గ్రామంలో వారి ధర్మపత్ని కందుల వసంతలక్ష్మి మార్కాపురం పట్టణం లో 20 వ వార్డులో నియోజకవర్గ పోల్ మేనేజ్ మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో "మహాశక్తి" భవిష్యత్‌కు గ్యారంటీ మినీ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలుగు మహిళలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి



**- టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

పెనుగంచిప్రోలు (చైతన్యరథం) : పెనుగంచిప్రోలు గ్రామం జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమావేశం నిర్వహించారు. ఈ నెల 19వ తారీఖున విజయవాడకు చేరుకోనున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి తెదేపా శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లి లోకేష్ పాదయాత్రలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన, వార్డులలో ప్రతి ఒకరు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. అందరి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. భావితరాల భవిష్యత్తు మంచిగా ఉండాలంటే రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అది సాధ్యపడు తుందని దానికోసం అందరూ కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య, వడ్లముడి రాంబాబు, కట్టా వెంకట నరసింహారావు, తోట నాగ మల్లీశ్వరరావు మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్తున్న పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

- రూ.1.75 లక్షల విలువైన ప్రయాణ ఖర్చులు అందజేసిన ఎన్ఆర్ఐ టీడీపీ నేత
- ప్రయాణ టిక్కెట్లు అందించిన నక్కా ఆనందబాబు, టీడీ జనార్థన్



అమరావతి (చైతన్యరథం): ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్తున్న పేద విద్యార్థినికి ఎన్ఆర్ఐ టీడీపీ నేత శ్రీహరి అయినంపూడి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. విద్యార్థిని ప్రయాణ ఖర్చుల కోసం రూ.1.75 లక్షలను అందజేశారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్యార్థినికి ఫ్లైయిట్ టిక్కెట్లను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, టీడీ జనార్థన్, ఎన్.ఆర్.ఐ టీడీపీ నేత వేమూరి రవికుమార్, టీడీపీ నేత బుచ్చిరాం ప్రసాద్ అందజేశారు. తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సహాయ సహకారాలతో ఇప్పటికే ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. ప్రతిభ కలిగిన విద్యార్థులకు విదేశీ విద్యను అందించడమే కాకుండా అన్ని వ్యవహారాలు దగ్గర ఉండి పర్యవేక్షిస్తుంది. ఈ క్రమంలో టీడీపీ ప్రధాన కార్యాలయంలో గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న పలికే శ్రీనివాసరావు(వాసు) కుమార్తె పలికే సంధ్య ఉన్నత చదువుల కోసం ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ ఆర్థిక సాయం అందజేసింది. అధినేత చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్ సంధ్యను విదేశాల్లో ఉన్నత చదువులు చదివించడానికి పూనుకున్నారు. అందుకు అవసరమైన అర్హత పరీక్షలకు విద్యార్థినిని సన్నద్ధం చేయడం, వీసా ప్రక్రియ, బ్యాంకు రుణం, ప్రయాణ టిక్కెట్లు తదితర అంశాలు దగ్గరండి పర్యవేక్షించారు.

తెలుగుదేశం కార్యకర్తల పిల్లలు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేందుకు ఆర్థికంగా సహకరించడంతో పాటు వారికి వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇప్పించడం, చదువు పూర్తియిన అనంతరం అమెరికాలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు, న్యాయ సంబంధిత సహాయ సహకారాలను ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ అధినేత డాక్టర్ రవి వేమూరి, కోఆర్డినేటర్ రాజశేఖర్ చప్పిడి అందజేస్తున్నారు. తన లక్ష్యానికి సహకరించిన శ్రీహరి అయినంపూడికి, ఎన్ ఆర్ ఐ టీడీపీ సెల్ సభ్యులకు విద్యార్థిని సంధ్య కృతజ్ఞతలు తెలియజేసింది.

## కష్టాల్లో ఉన్న ప్రతి టీడీపీ కార్యకర్తకు అండగా ఉంటాం

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. స్థానిక 46వ డివిజన్‌కు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త పెనుగొండ రామసీత భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక టీడీపీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున నెల రోజులకు సరిపడే ఖరీదైన మందులను అందచేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బాధల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కష్టాల్లో ఉన్న రామసీత కుటుంబాన్ని, ఆమె భర్తకు మందులు అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు అగురు ధన్‌రాజ్, తెలుగు మహిళ రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి తురకల నిర్మల, నాయకులు పిడిమి ప్రకాష్, దొచ్చా శ్రీను, మొకమాటి సత్యనారాయణ, మందల రవి, కేబుల్ మురళి, మండల నాయుడు, అధిక సంఖ్యలో తెలుగు మహిళలు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 5వేల కోట్లతో రాప్తాడును అభివృద్ధి చేశాం

- అది ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కంటికి కనిపించడం లేదా అని మండిపాటు
- మీరు ఎంత నిధులు తెచ్చారో లెక్కలు తీయండి
- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం
- రామగిరి పంచాయతీలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న సునీత



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు నియోజక వర్గంలో టీడీపీ హయంలో జరిగిన 5వేల కోట్ల అభివృద్ధి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కంటికి కనిపించడం లేదా అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రామగిరి పంచాయతీలో రెండవ రోజు కూడా భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ.. టీడీపీ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కర పత్రాలను పంపిణీ చేశారు. అలాగే అందులో ఉన్న పథకాల వలన కలిగే లబ్ధిని వివరించారు. వైసీపీ ప్రభుత్వం కొంత మందికి మాత్రమే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని.. కానీ భవిష్యత్ లో టీడీపీ అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేరుస్తుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా సంక్షేమ పథకాలను టీడీపీ తీసుకొస్తోందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పరిటాల కుటుంబం ఏం చేసిందంటూ చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. రాప్తాడు నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లినా చెబుతుందని సునీత అన్నారు. నియోజకవర్గంలో అక్షరాలా సుమారు 5వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఇతర మౌళిక వసతులన్నీ టీడీపీ హయాంలోనే కల్పించామన్నారు. హంద్రీనీవా ద్వారా ఎన్నో చెరువులకు నీరు అందించాం కాబట్టే ఇప్పుడు వర్షాభావం ఉన్నా.. పంటలు పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. మరి మీ హయాంలో ఎన్ని కోట్లు నిధులు తెచ్చారు.. వాటిని ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం తమ హయాంలో రోడ్ల కోసం తెచ్చిన నిధులు కూడా సరిగా ఖర్చు చేయకపోవడం వలన.. చాలా గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయన్నారు. కనీసం సొంత గ్రామానికి రోడ్డు వేయించలేని స్థితిలో ఉన్న నువ్వా మమ్మల్ని విమర్శించేది. మా హయాంలో అభివద్ధి కనిపించడం లేదంటే.. కళ్లు ఉండి మీరు చూడలేకపోతున్నారని సునీత వ్యాఖ్యానించారు.

# కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మార్గదర్శి సంస్థల్లో సోదాలు

- సంస్థ విశ్వసనీయతను దెబ్బతీయటానికి సీఐడీని ప్రయోగించటం దుర్మార్గం
- మార్గదర్శిపై పెడుతున్న కేసులు కోర్టుల్లో నిలబడవు : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం) : జగన్ సర్కార్ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరాయని, వినియోగదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకపోయినా ఏకకాలంలో సీఐడీ అధికారులు ఏపీ వ్యాప్తంగా ఉన్న మార్గదర్శి కార్యాలయాల్లో సోదాలు నిర్వహించడం దారుణమని, మార్గదర్శిపై దాడులు కక్ష సాధింపులో భాగమేనని, సీఐడీ అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. "50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మార్గదర్శిపై ప్రజలకు అపారమైన నమ్మకం ఉంది. కానీ జగన్ శిబిరానికి మాత్రం అందులో అవినీతి కన్పించడం బాధాకరం. తాము మార్గదర్శి వలన నష్టపోయామని ఇప్పటి వరకు ఒక్క ఫిర్యాదు కూడా ఖాతాదారుల నుంచి రాకపోయినా... సీఐడీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పదేపదే సోదాలు నిర్వహించడం దుర్మార్గం. వ్యాపార లావాదేవీలకు అటంకం కలిగించవద్దన్న కోర్టు ఆదేశాలు ధిక్కరిస్తూ... మీడియాను సైతం లోపలికి అనుమతించకుండా సోదాలు నిర్వహించడం వెనుక ఉన్న అంతర్యమేమిటో చెప్పాలి. 1962లో రామోజీరావు గారు మార్గదర్శి చిట్‌ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించి.. నేడు 108 బ్రాంచీలో దిగ్విజయంగా నడుపుతున్నారు. సంస్థ విశ్వసనీయ తను దెబ్బ తీయటానికి.. సీఐడీని ప్రయోగించటం దుర్మార్గం. అవినీతిని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెట్టడం ఆక్షేపణీయం.

ఆర్థిక నేరగాడైన జగన్.. దేశానికే గర్వకారణమైన రామోజీరావుని ఇబ్బంది పెట్టడంపై.. ప్రజలు ఆలోచించాలి. మార్గదర్శి ద్వారా.. లక్షల మందికి ఉపాధి కల్పించిన రామోజీరావుపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.

మార్గదర్శిపై పెడుతున్న కేసులు కోర్టుల్లో నిలబడవు అనే సంగతి తెలిసి కూడా... జగన్ తన అవినీతి మరకల్ని ఇతరులకు అంటించాలనే ప్రయత్నంలో భాగమే ఈ చర్యలకు పాల్పడుతున్నారు. తనకు నచ్చని వారిపై అక్రమ కేసులు పెట్టడం, రాజ్యాంగ వ్యవస్థల్ని రాజకీయ కక్ష సాధింపుల కోసం వాడుకోవడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ఇకనైనా కక్ష సాధింపు చర్యలు మానుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదనే విషయం తెలుసుకోవాలి." అని మన్నవ హితవు పలికారు.

## తటాకాలను తలపిస్తున్న గుంటూరు రోడ్లు

- మున్సిపల్ కౌన్సిల్ సమవేశంలో మండిపడ్డ కోవెలమూడి రవీంద్ర



గుంటూరు (చైతన్యరథం) : గుంటూరు నగరంలో చిన్నపాటి వర్షానికే ప్రధాన కూడళ్లలో ఉన్న రోడ్లు తటాకాలను తలపిస్తున్నాయని ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, అందుకోసం చేపట్టాల్సిన పనులపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని అడిగితే నాడు అధికారులు నిర్లక్ష్యంగా ఆ ప్రశ్నని తొలిగించారని, కానీ ఆగస్ట్ 15వ తేదీన వర్షాల వలన ప్రజల పడిన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. గురువారం కౌన్సిల్ జరుగుతున్నా సమయంలోనే చిన్నపాటి వర్షానికే మున్సిపల్ బిల్డింగ్ ప్రాంగణంలో నీళ్లు చేరాయని, దీనికి అధికారులు ఏం సమాధానం చెప్తారని రవీంద్ర నిలదీశారు. గుంటూరు నగరంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉంది అంటే "విత్ మేకప్ - విత్ అవుట్ మేకప్" మాదిరిగా తయారయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు. "వర్షా కాలం దృష్ట్యా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుచుటకు నగరంలో ఉన్న మెయిన్ డ్రైనులు అన్నిటిలో పూడిక తీయటానికి స్పెషల్ డ్రైవ్ ఏమైనా చేపట్టారా? వాటి వివరాలు తెలపగలరు" అని 08.08.2023న నాకు ఇచ్చిన ప్రశ్నలో 2వ ప్రశ్నగా అడగటం జరిగింది. అయితే దానిని అజెండాలో చేర్చలేదు. ఆగష్టు 15రాత్రి కురిసిన వర్షానికి మున్సిపాల్టీ భవనంలోకి, గాంధీ పార్కు, వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, 3 వంతెనలు, అరండల్ పేట, విద్యానగర్ బిగ్ బజార్ ఎదురు లైన్లో భారీగా నీరు నిలిచిపోయాయి. అయినా అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికే ప్రభుత్వం మారి నాలుగున్నర సంవత్సరాలు అయ్యింది. అభివృద్ధి చేయమని అడిగితే మాపై విమర్శలు చేస్తున్నారని, సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారులు కృషి చేయాలని కోవెలమూడి కోరారు. నగరాభివృద్ధిపై దృష్టి సారించాల్సిన నాయకులు... రాజకీయ లబ్ధి కోసం మహనీయుల పేర్లతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. శ్యామలనగర్‌లోని సీతారామ్ ఎస్టేట్స్ పార్కు పేరును హడావుడిగా పెరుమార్చి "వైస్సార్ పార్కుగా మార్చారని, ఈ చర్య వల్ల స్థానిక ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ఇప్పటికైనా నగరాభివృద్ధి దృష్టిసారించాలని రవీంద్ర కోరారు.

## సూపర్ సిక్స్ పథకాలపై తెలుగు మహిళల ప్రచారం

- టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని వెల్లడి



చీరాల (చైతన్యరథం): మహానాడు వేదికగా రూపొందించిన మహాశక్తి పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయని తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రంలో మహిళా భివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తాయని చీరాల తెలుగు మహిళలు పేర్కొన్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎం.ఎం కొండయ్య ఆదేశాల మేరకు గురువారం తోటవారిపాలెం వీవర్స్ కాలనీలో తెలుగు మహిళలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మినీమ్యానిఫెస్టోలో విడుదల చేసి సూపర్ సిక్స్ పథకాలు తెలియజేసేలా రూపొంది ంచిన కరప్రతాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బూదాటి నాగేశ్వరరావు, కటకం సత్యనారాయణ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జెట్‌ప్యాక్ సూట్‌లలో భారత్ సైనికులు

- విమానాల మాదిరిగా గాలిలో ఎగురుతూ టెస్ట్ చేసిన జవాన్లు



ఉత్తర ప్రదేశ్ : భారత ఆర్మీ సైనికులు జెట్‌ప్యాక్ సూట్‌లలో ఎగురుతూ కనిపించారు. జెట్‌ప్యాక్ సూట్లు ధరించి.. జవాన్లు జెట్ విమానాల మాదిరిగా గాలిలో ఎగురుతూ టెస్ట్ చేశారు. ముందుగా జెట్‌ప్యాక్ సూట్‌కు సంబంధించి భారత సైన్యం తాజాగా ఓ టెస్ట్ నిర్వహించింది. స్పెషల్ ఫోర్సెస్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలోని ఆర్మీ ఎయిర్‌బోర్న్ ట్రైనింగ్ స్కూల్‌లో కొత్త జెట్‌ప్యాక్ సూట్ పరీక్షలను నిర్వహిస్తోంది. పారా స్పెషల్ ఫోర్స్ సిబ్బంది "ఐరన్ మ్యాన్" మాదిరిగానే జెట్‌ప్యాక్ సూట్‌ను ధరించి.. విజయవంతంగా పరీక్షించారు. సున్నితమైన అంతర్జాతీయ సరిహద్దు ప్రాంతాలలో వ్యూహాత్మక చైతన్యాన్ని పెంచే ప్రయత్నంలో భారత సైన్యం పారా స్పెషల్ ఫోర్సెస్ సూట్లను కొనుగోలు చేసింది. ఆగ్రాలోని ఆర్మీ ఎయిర్‌బోర్న్ ట్రైనింగ్ స్కూల్‌లో జెట్‌ప్యాక్ సూట్ పరీక్షను నిర్వహించింది.

## పండగ సీజన్‌లో చేదెక్కనున్న అరటి



బెంగళూర్ : నిన్న మొన్నటి వరకూ టమాట మంటమడిస్తే ఉల్లి ధరతోనే ఘాటెక్కించింది. వీటి ధరలు కొంత దిగివస్తున్నాయనుకుంటే సామాన్యుడి పండుగా పేరొందిన అరటి పండ్ల ధరలు ఖరీదవనున్నాయి. బెంగళూర్ సహా దేశవ్యాప్తంగా కిలో అరటి అటూ ఇటుగా రూ. 100కి చేరగా వినాయక చవితి, దసరా, ఓనం సహా రాబోయే నెలల్లో వివిధ పండగల సందర్భంగా ధరలు ఆకాశాన్ని అంటుతాయని చెబుతున్నారు.

# ప్రాణత్యాగం చేసిన వీరులను గౌరవించుకోవాలి

- పంచ ప్రాణ ప్రతిజ్ఞ కార్యక్రమంలో కేంద్రమంత్రులు
- మేరి మాటి.. మేరా దేశ్ ప్రత్యేక ప్రచారం ఆగస్టు 9 నుంచి 30 వరకు

ఢిల్లీ : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను గౌరవించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. మేరీ మాటి.. మేరా దేశ్ (నా మట్టి.. నా దేశం) ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ఆగస్టు 9 నుంచి 30 వరకు కొనసాగనుంది. మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మొక్కలు నాటి 'పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ' చేశారు. గురువారం ఒడిశాలోని పూరీలో పర్యటించిన కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, బీజేపీ నేత సంబిత్ పాత్ర మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి 'పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ' చేశారు.

అంతకుముందు ఆర్థిక మంత్రి, విద్యాశాఖ మంత్రి పూరి జగన్నాథ ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. జగన్నాథుడి దర్శనానంతరం ప్రముఖ ఇసుక కళాకారుడు సుదర్శన్ పట్నాయక్ రూపొందించిన సైకత శిల్పాన్ని నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్



సందర్శించారు. సుదర్శన్ మేరీ మాటీ మేరా దేశ్ అంశంపై ఒక కళాఖండాన్ని సిద్ధం చేశారు. 'మేరి మాటి, మేరా దేశ్' కార్యక్రమం కింద 'పంచప్రాన్ ప్రతిజ్ఞ' కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. విదేశీయుల బానిసత్వంలో మనలో నాటుకున్న మనస్తత్వాన్ని తొలగించడం చాలా అవసరమన్నారు. అప్పుడే 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని.. ప్రపంచం గర్వపడే రూపొందుతుందని తెలిపారు.

# ఇద్దరు భారతీయ పైలెట్లు మృతి

న్యూఢిల్లీ : వరుసగా రెండు రోజుల్లో ఇద్దరు భారతీయ పైలట్లు మరణించారు. ఒక పైలట్ విమానాశ్రయంలో చనిపోగా, మరొక పైలట్ విమానంలో గుండెపోటు వల్ల మరణించాడు. ఇండిగో ఫ్లైట్ కెప్టెన్ గురువారం నాగ్‌పూర్ నుంచి పూణేకు విమానాన్ని నడపాల్సి ఉంది. బోర్డింగ్ గేట్ వద్దకు చేరుకున్న అతడు అక్కడ స్పృహతోల్పోయాడు. వెంటనే హాస్పిటల్‌కు తరలించగా ఆ పైలట్ అప్పటికే మరణించినట్టు డాక్టర్లు నిర్ధారించారు. కాగా, ఇండిగో పైలట్ బుధవారం రెండు సెక్టార్స్‌లో విమానాలు నడిపినట్లు తెలిసింది. తెల్లవారుజామున 3 గంటల నుంచి 7 గంటల మధ్య త్రివేంద్రం నుంచి పూణే మీదుగా నాగ్‌పూర్ వరకు విమానం నడిపాడు. ఆ తర్వాత 27 గంటలపాటు విశ్రాంతి తీసుకున్నాడు. గురువారం నాలుగు సెక్టార్లలో విమానాలు నడుపాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 1 గంటకు తొలి ఫ్లైట్‌ను టేకాఫ్ చేయాల్సి ఉంది. అయితే ఆ




పైలట్ బోర్డింగ్ గేట్ వద్ద కుప్పకూలి మరణించాడు. మరోవైపు ఖతార్ ఎయిర్‌వేస్‌లో పని చేస్తున్న భారతీయ పైలట్ బుధవారం ఢిల్లీ-దోహా విమానంలో అదనపు క్రూ సిబ్బందిగా ప్రయాణించాడు.

అయితే గుండెపోటు రావడంతో విమానంలోనే చనిపోయాడు. ఆ పైలట్ ఖతార్ ఎయిర్‌వేస్‌కు ముందు స్పైస్‌జెట్, అలయన్స్ ఎయిర్, సహారాలో పని చేశాడు. కాగా, ఇద్దరు భారతీయ పైలట్ల మరణాలను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ధృవీకరించింది.

## మ్యూజియం పేరు మార్పుపై రాహుల్ గాంధీ ఫైర్

- నెహ్రూ పేరును ఎవరు చెరిపేయలేరు



ఢిల్లీ : ఢిల్లీలో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం పేరును పీఎం మ్యూజియంపై మార్చడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. దేశ రాజకీయ చరిత్ర నుంచి నెహ్రూ పేరును ఎవరు చెరిపేయలేరన్నారు. నెహ్రూ పేరు చిరస్థాయిగా ఉంటుందన్నారు. తాను చేసిన మంచి పనులతో నెహ్రూకు గుర్తింపు వచ్చిందని, నెహ్రూ అన్న పేరుతో కాదన్నారు. లద్దాఖ్‌లో రెండు రోజుల పర్యటనకు రాహుల్‌గాంధీ విచ్చేశారు. లేహ్ ఎయిర్‌పోర్ట్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్‌కు ఘనస్వాగతం పలికారు. నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును మార్చడంపై కాంగ్రెస్ మండిపడింది. మోదీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించింది. నెహ్రూ తాను చేసిన కృషితో ప్రసిద్ధి చెందారని .. ఆయన అన్నారు. కొద్దిరోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియంకి కొత్తగా ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా పేరు పెట్టింది. దీంతో కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

ప్రధాని మోదీకి చాలా భయాలు, అభద్రతా భావాలు ఉన్నాయి. తొలి ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేసిన నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడమే బీజేపీ అజెండాగా పెట్టుకుందని కాంగ్రెస్ విమర్శించింది. కాంగ్రెస్ నేతల ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నరేంద్ర మోదీ వరకు ఎంతో మంది ప్రధానమంత్రులు చేసిన సేవలు, వారు ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించిన అన్ని విషయాలను ఈ మ్యూజియం తెలియజేస్తుందని వివరించింది. నెహ్రూ చరిత్ర.. ముఖ్యంగా ఆయన నిర్మించిన భాక్రానంగల్ ప్రాజెక్ట్ గురించి మ్యూజియంలో సవివరంగా ఉందని వివరించారు.

# తొలి జాబితా ప్రకటించిన బీజేపీ

- మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ అసెంబ్లీ ఎన్నికలు..



న్యూఢిల్లీ : కర్నాటక ఫలితాలతో షాక్‌లో ఉన్న బీజేపీ.. అప్పుడే మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆ రెండు రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల సంఘం ఆ ఎన్నికలకు చెందిన తేదీలను ఇంకా ప్రకటించకముందే.. బీజేపీ తన తొలి జాబితాను రిలీజ్ చేసింది. 90 మంది ఎమ్మెల్యేలు ఉండే చత్తీస్‌ఘడ్ అసెంబ్లీకి తొలి జాబితాలో 21 మంది అభ్యర్థుల్ని ప్రకటించింది. ఇక 230 మంది ఎమ్మెల్యేలు ఉండే మధ్యప్రదేశ్ కోసం తొలి లిస్టులో 39 మందిని ఖరారు చేశారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని షాక్ తగలడంతో.. బీజేపీ టికెట్ల విషయంలో ముందుజాగ్రత్త పడుతున్నట్లు స్పష్టమవుతోంది. అభ్యర్థుల మధ్య గందరగోళాన్ని తగ్గించేందుకే.. ముందస్తుగా తొలి జాబితాను రిలీజ్ చేసినట్లు భావిస్తున్నారు.

## కొత్త సిమ్‌కార్డుల జారీపై కేంద్రం కీలక నిర్ణయం



ఢిల్లీ : కొత్త సిమ్‌కార్డుల జారీ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. సిమ్‌కార్డులను విక్రయించే డీలర్లకు పోలీస్ వెరిఫికేషన్‌ను తప్పనిసరి చేసింది. ఈ విషయాన్ని టెలికాం మంత్రి అశ్విని వైష్ణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో నకిలీ సిమ్‌కార్డుల అమ్మకానికి, ఒకే వ్యక్తిపై ఎక్కువ సిమ్‌ల విక్రయాలకు అడ్డుకట్టపడడంతో పాటు సిమ్ స్వామింగ్‌ను సైతం తగ్గిస్తుందన్నారు. ఇప్పటి వరకు 52లక్షల మొబైల్ కనెక్షన్లు మూసివేయగా.. 67వేల మంది డీలర్లను బ్లాక్ లిస్టులో పెట్టినట్లు కేంద్రం తెలిపింది.

# ఏపీ, తెలంగాణలపై కేంద్రం వరాల జల్లు..

- పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టుల పూర్తికి లైన్ క్లియర్
- దేశ వ్యాప్తంగా 35 జిల్లాల్లో ఎంపిక చేసిన ఏడు మార్గాల్లో ఆధునీకరణ

ఢిల్లీ : వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనబోతోన్న నేపథ్యంలో- కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఏపీ, తెలంగాణల్లో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులపై వరాల జల్లును కురిపించింది. వాటిని పూర్తి చేయడానికి, విస్తరణ పనులను చేపట్టడానికీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా 35 జిల్లాల్లో ఎంపిక చేసిన ఏడు మార్గాల్లో పట్టాల ఆధునికీకరణ, డబ్లింగ్ పనులు చేపట్టడం, విద్యుదీకరణ.. వంటి పనులకు చేపట్టనుంది.. ఏపీ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లల్లో రైల్వే నెట్‌వర్క్‌ను మెరుగుపర్చనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ ఏడు రాష్ట్రాల్లో 2వేల 339 కిలోమీటర్ల మేర పట్టాల ఆధునికీకరణ, డబ్లింగ్ పనులను చేపట్టనుంది కేంద్రం. దీనికోసం 32వేల 500 కోట్ల ఖర్చు చేయనుంది.. దేశవ్యాప్తంగా 7 రైలు మార్గాలను 2 నుంచి 4 వరుసల



వరకు విస్తరిస్తారు. గుంటూరు- బీబీనగర్ సెక్షన్ మధ్య డబ్లింగ్ ప్రాజెక్ట్‌ను చేర్చింది. 272.69 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులకు అయ్యే ఖర్చు 3వేల238 కోట్ల రూపాయలు. ఈ ప్రాజెక్టువల్ల చెన్నై-హైదరాబాద్ మధ్య 76 కిలోమీటర్లు, విజయవాడ-సికింద్రాబాద్ మధ్య 38 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. చెన్నై-విజయవాడ-హైదరాబాద్ మధ్య మరిన్ని రైలు సేవలు అందుబాటులోకి వస్తాయి.

## గగనతలంలో పయనిస్తుండగా పైలట్ మృతి

**- 271 మంది ప్రయాణికులు సురక్షితం**




271 మంది ప్రయాణికులతో మియామి నుంచి చిలీ వెళు తున్న విమానంలోని బాత్రూంలో పైలట్ కుప్పకూలడంతో సహ పైలట్లు పనామా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనలో లాటం ఎయిర్‌లైన్స్‌కు చెందిన కమాండర్ ఇవాన్ అందూర్ మరణించారు. ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో అనదుర్‌కు తీవ్ర ఛాతీ నొప్పి రావడంతో విమాన బాత్‌రూంలో కుప్పకూలాడు. దీంతో సహ పైలట్లు విమానాన్ని పనామా నగరంలోని టాకుమెన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. పైలట్ ప్రాణాలు కాపాడేందుకు వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పనామా ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణీకులను ఖాళీ చేయించి పనామా సిటీ హోటళ్లలో ప్రయాణీకులకు వసతి ఏర్పాట్లు చేశారు. మరుసటి రోజు విమాన సర్వీసును పునరుద్ధరించారు. విమానం ల్యాండయిన అనంతరం వైద్యులు ఎంతగా ప్రయత్నించినా ఇవన్ అనదుర్‌ను కాపాడలేకపోయారని లాటం గ్రూప్ విచారం వ్యక్తం చేసింది. ఇవాన్ అందూర్ కుటుంబానికి లటామ్ ఎయిర్‌లైన్స్ తన సంతాపాన్ని తెలియజేసింది.

## బ్రెయిన్ డెడ్ వ్యక్తికి పంది కిడ్నీ మార్పిడి విజయవంతం

**- దాదాపు నెల రోజులుగా కిడ్నీ మెరుగ్గా పనిచేయడం విశేషం**

అమెరికాలోని న్యూయార్క్ యూనివర్శిటీ వైద్యులు బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి ట్రాన్స్ జెనిక్ పంది కిడ్నీని విజయవంతంగా అమర్చారు. గత కొన్ని నెలలుగా అవయవం బాగా పనిచేస్తోంది. తమ పరిశోధనలు సత్ఫలితాలు ఇస్తుండటం పట్ల వైద్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిశోధనతో, మానవ అవయవాల కొరతను అధిగమించడానికి వైద్యులు తమ ప్రయత్నాలలో పెద్ద పురోగతిని సాధించారు. ఇప్పుడు ఇది ఒక నెలపాటు పని చేస్తుందని న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన ట్రాన్స్‌ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ రాబర్ట్ మోంట్‌గోమెరీ తెలిపారు.

డాక్టర్ రాబర్ట్ మోంట్‌గోమెరీ మాట్లాడుతూ.. బ్రెయిన్ డెడ్ అయిన రోగి శరీరంలో పంది మూత్ర పిండాన్ని అమర్చాం. నెలరోజుల తరువాత అ మూత్రపిండం ఎలా పనిచేస్తుందో పరిశీలన చేశాం. రోగికి అమర్చిన అవయవాన్ని తిరస్కరించే సంకేతాలు మాకు కనిపించలేదు. అయితే, గతంలో ఇలాంటిది ఎప్పుడూ జరగలేదని తెలిపారు. మనిషి వ్యాధి నిరోధకతకు పంది కిడ్నీ ఎలా పనిచేస్తుందో కూడా చూస్తాం. అందుకోసం మరో రెండు నెలలు కూడా కిడ్నీని అలాగే ఉంచి చూడనున్నామని వైద్యులు తెలిపారు. అన్నీ కుదిరితే త్వరలో సాధారణ రోగులకు కూడా పంది కిడ్నీ అమర్చే ప్రక్రియను ప్రారంభిస్తామని వైద్యబృందం పేర్కొంది. ఇదిలాఉంటే గతంలోనూ ఇలాంటి ప్రయోగం జరిగింది. కానీ, న్యూయార్క్ వర్సిటీ, అలబామా వర్సిటీ చేసిన కిడ్నీ మార్పిడులు రెండు మూడు రోజుల పాటు మాత్రమే పనిచేశాయి.

## నీటిలో మునిగిన వలసదారులతో వెళ్తున్న పడవ

**- 63 మంది మృతి**

పశ్చిమ ఆఫ్రికాలోని కేప్ వెర్డే దీవుల్లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వలసదారులతో వెళ్తున్న పడవ సముద్రంలో మునిగిపోవడంతో 63 మంది ప్రాణాలు కోల్పోయారు. 38 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. సెనెగల్ నుంచి వలసదారులతో బయలుదేరిన పడవ కేప్ వెర్డే ద్వీపానికి 277 కిలోమీటర్ల దూరంలో సముద్రంలో మునిగిపోయింది. ఇది గుర్తించిన స్పానిష్ ఫిషింగ్ ఓడ సిబ్బంది వెంటనే కేప్ వర్డియన్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ప్రమాద సమయంలో పడవలో 101 మంది ఉన్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఏడుగురి మృతదేహాలను గుర్తించారు.

# అనారోగ్యానికి గురైనా చైనా వ్యక్తిని కాపాడిన భారత్ కోస్ట్ గార్డ్

నడి సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ చైనా వ్యక్తి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. కార్డియాక్ అరెస్ట్‌కు గురవడంతో అతడిని కాపాడేందుకు ఇండియన్ కోస్ట్ గార్డ్ ప్రతికూల వాతావరణంలో సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టింది. చిమ్మచీకట్లో అతడిని ఎయిర్‌లిఫ్ట్ చేసి ఆసుపత్రికి తరలించింది. ఈ మేరకు రక్షణ శాఖ ఇవాళ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. పనామా పతాకంతో ఉన్న ఎంవీ డాంగ్ ఫాంగ్ కాన్ టాన్ నంబర్ 2 రీసర్చ్ నౌక చైనా నుంచి అరేబియా సముద్రం మీదుగా యూఏఈ వెళ్తోంది. బుధవారం రాత్రి ఈ నౌకలో పనిచేస్తున్న సిబ్బంది యిన్ వీగియాంగ్ కార్డియాక్ అరెస్ట్‌కు గురయ్యారు, ఛాతీనొప్పితో విలవిల్లాడిపోయారు. వెంటనే అప్రమత్తమైన నౌక సిబ్బంది సమీప తీర ప్రాంతమైన ముంబయిలోని మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌కు అత్యవసర సందేశం పంపించారు. దీంతో అప్రమత్త మైన భారత కోస్ట్‌గార్డ్ సిబ్బంది బాధితుడిని అత్యవసరంగా ఆసుపత్రికి చేర్చేందుకు ఏఎల్‌హెచ్ ఎంకే-3 హెలికాప్టర్‌తో బయల్దేరారు. ఆ సమయంలో చైనా నౌక అరేబియా సముద్రంలో తీరానికి దాదాపు 200 కిలోమీటర్ల



దూరంలో ఉంది. వాతావరణ పరిస్థితులు కూడా ప్రతికూలంగానే ఉన్నాయి. అయినప్పటికీ కోస్ట్‌గార్డ్ చిమ్మచీకట్లో ధైర్యంగా ఈ ఆపరేషన్ చేపట్టింది.

# ఇటలీని ముంచెత్తిన బురద ప్రవాహం



ప్రపంచ వ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే భారీ వర్షాలు, వరదలు, భూకంపాలు, సునామీలతో భారత్‌తో పాటు పలు దేశాలు అల్లాడిపోతున్నాయి. ఇటీవల భారీ వర్షాల కారణంగా ఇటలీని బురదతో ముంచెత్తింది. బార్డోనెచియా పట్టణం సమీపంలోని మెర్డోవిన్ నది వర్షపు నీటితో పొంగిపొర్లుతోంది. వరదల కారణంగా సమీప ప్రాంతాలు బురదమయంగా మారాయి. రోడ్లన్నీ పొదలతో నిండిపోయాయి. భారీ వర్షం కారణంగా కొండపై నుంచి వర్షపు నీరు పొంగి ప్రవహించి కొండచరియలు విరిగిపడ్డాయని ఇటలీ అధికారులు పేర్కొన్నారు. అయితే అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అయినప్పటికీ, బార్డోనెచియా పట్టణం భారీ నష్టాలను చవిచూసింది. ఈ బురద కారణంగా దాదాపు 120 మంది నివాసితులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. బురదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఫైర్ అండ్ రెస్క్యూ అధికారులు చర్యలు చేపట్టారు. గత రాత్రి బార్డోనెచియా పట్టణాన్ని బురదనీరు ముంచెత్తిందని అధికారులు తెలిపారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కానీ పట్టణంలోని మౌలిక వసతులకు, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. భవనాలు, ముఖ్యంగా రాష్ట్ర పోలీసు బ్యారక్‌లు పూర్తిగా మట్టితో కప్పబడి ఉన్నాయని చెప్పారు. వాహనాలు కూడా బురదలో కూరుకుపోయాయని వెల్లడించారు.

## భారతీయ విద్యార్థులకు అమెరికాలో చుక్కెదురు

**- ఒక్క రోజులోనే 21 మంది తిరుగు పయనం**




ఎన్నో ఆశలతో అమెరికాకు వెళ్లిన భారతీయ విద్యార్థులకు గట్టి షాక్ తగిలింది. తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా వెళ్లిన వారిని ఇమ్మిగ్రేషన్ చెక్‌లో డిపోర్ట్ చేస్తూ ఇబ్బంది పెట్టారు. సరైన పత్రాలు లేవని మరికొందరిని వెనక్కి పంపుతున్నారు. ఒక్క రోజులోనే 21 మంది భారత విద్యార్థుల్ని అమెరికా వెనక్కి పంపింది. నిరాశతో వాళ్లంతా తిరిగి ఢిల్లీకి రిటర్న్ అయ్యారు. వీసా ప్రాసెస్ పూర్తయ్యి, యూనివర్సిటీ నుంచి అడ్మిషన్ కూడా వచ్చాక ఇలాంటి అనుభవం ఎదురవడంతో వారంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

తమకు సరైన కారణాలు చెప్పకుండా డిపోర్ట్ చేశారని మరికొందరు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది విద్యార్థుల్ని ఇమిగ్రేషన్ చెకింగ్ పేరుతో ఇరుకు గదుల్లో పెట్టి నిర్బంధించినట్లు బాధితులు తెలిపారు. వాదించిన వారికి జైలు శిక్ష పడుతుందని భయపెట్టినట్లు తెలిపారు. దాదాపుగా 16 గంటల పాటు పేరెంట్స్‌తో సైతం మాట్లాడనివ్వలేదు. విద్యార్థుల సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు సీజ్ చేసినట్లు విద్యార్థులు బాధను వ్యక్తం చేశారు. అమెరికా వెళ్లి చదువుకోవాలని చాలా మంది కల. అయితే ఆ దేశానికి వెళ్లేందుకు వీసా నిబంధనలు కఠినంగా కూడా ఉంటాయి. ఒకసారి డిపోర్ట్ చేసినట్లైతే 5 ఏళ్లపాటు అమెరికాలో అడుగుపెట్టే అవకాశం లేదు. అమెరికాలో ఉన్నత చదువులు చదవడం కోసం చాలా మంది లక్షల్లో అప్పులు చేసి వెళ్తుంటారు. తీరా అక్కడికి వెళ్లాక ఇలాంటి పరిస్థితి నెలకొనడంతో వారంతా దుఃఖంలో మునిగిపోయారు. అట్లాంటా, శాన్‌ఫ్రాన్సిస్కో, చికాగోతో ఇంకొన్ని ప్రాంతాల్లో ల్యాండ్ అయిన భారత విద్యార్థులకు ఈ పరిస్థితి ఎదురవడంతో చాలా మంది రిటర్న్ ఫ్లైట్‌లోనే ఢిల్లీకి వచ్చేశారు.

## అమెరికాలో కొత్త రకం బాక్టీరియా

అగ్రరాజ్యం అమెరికాలో కొత్త రకం బాక్టీరియా బయటపడింది. మనిషి ఒంట్లోని మాంసాన్ని తినేసే బాక్టీరియా కారణంగా న్యూయార్క్, కనెక్టికట్ లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఉప్పునీటిలో, సముద్ర సంబంధిత ఆహారంలో ఈ బాక్టీరియా ఉంటుందని వైద్యులు తెలిపారు. నిపుణుల వివరాల ప్రకారం కలరా వ్యాధికి కారణమయ్యే బాక్టీరియా కుటుంబానికి చెందిన విబ్రియో వల్నిఫికస్ సముద్ర సంబంధిత ఆహారంలో ఉంటుంది. ఇది మానవ శరీరంలోకి వెళ్లి వారి ప్రాణాలను తీసేస్తోంది. కనెక్టికట్ నగరం ప్రజారోగ్య అధికారి చెప్పిన వివరాల ప్రకారం లాంగ్ ఐలండ్ సౌండ్‌లో వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు ఈత కొట్టే క్రమంలో ఈ వైరస్ సోకి మరణించారు. మూడో వ్యక్తికి పచ్చి గుల్ల చేపలను తిన్న తర్వాత జూలైలో ఈ వైరస్ సోకింది. ఈ ముగ్గురి వయసు 60 నుంచి 80 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు.

# మలేషియాలో రోడ్డుపై కూలిన విమానం.. 10మంది మృతి




కౌలాలంపూర్: మలేషియాలోని సెంట్రల్ సెలంగోర్ రాష్ట్రంలోని శివారు ప్రాంతంలో చిన్న విమానం కూలిపోయింది, ఈ ఘటనలో 10మంది మృతి చెందారు. గురువారం (అగస్టు 17) మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో సెలంగోర్ పోలీసు చీఫ్ కమ్ దతుక్ హుస్సేన్ ఒమర్ ఖాన్ తెలిపారు. షా ఆలం జిల్లా పోలీసు చీఫ్ మహ్మద్ ఇక్బాల్ ఇబ్రహీం జెట్ ప్రమాదానికి గురైనట్లు ధృవీకరించారు. విమానంలో ప్రయాణిస్తున్న వారందరు మరణించినట్లు కనిపిస్తోందని, అయితే తదుపరి వివరాలు తెలియాల్సివుంది అని అన్నారు. విమానంలో ఆరుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారని పౌర విమానయాన అధికారులు తెలిపారు. 'విమానం ఇక్కడ రోడ్డుపైకి దూసుకెళ్లి కారును, మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది.' "అధికారుల తనిఖీల ఆధారంగా విమానంలో కనీసం ఇద్దరు సిబ్బంది, ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. వారందురు సంఘటనా స్థలంలో మరణించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్, ద్విచక్రవాహనదారుడు మృతి చెందినట్లు ఆయన తెలిపారు. బాధితులందరినీ పోస్ట్‌మార్టం కోసం క్లాంగ్‌లోని తెంగ్కు అంపువాన్ రహీమా ఆసుపత్రికి తరలించారు. షా ఆలంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న గడ్డి పచ్చికలో క్రాష్ సైట్ నుండి మంటలు, నల్లటి పొగలు పైకి లేచాయి. రోడ్డులో కొంత భాగం దట్టమైన మసితో కప్పబడి కనిపించింది. ఘటనా స్థలానికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందిని మోహరించారు.

# గృహ పట్టాలు గృహ నిర్మాణం ఎవరేం చేశారు?



## చంద్రబాబు

5 ఏళ్ళలో కట్టింది
**12 లక్షల ఇళ్లు**
(టిడ్కో + ఎన్టీఆర్ గృహాలు)

గ్రామాల్లో 3 సెంట్లు,
పట్టణాల్లో 1.5 సెంటు పట్టా

గృహ నిర్మాణానికి
రాష్ట్ర ప్రభుత్వ సాయం
రూ.1.50 లక్ష

6 వేల ఎకరాల
పట్టా భూమి కొని పంపిణీ

బలవంతపు వసూళ్ళు లేవు

## బాబు కట్టాడు



## జగన్ రెడ్డి

సెంటు పట్టా ఊరికి దూరంగా,
కొండల్లో గుట్టల్లో

రాష్ట్ర ప్రభుత్వ సాయం
**సున్నా**

సెంటు పట్టా పేరుతో
11,500 ఎకరాల
అసైన్డ్ భూమి దోపిడి

ఓటీఎస్ కింద రూ.30 వేల
వరకు వసూలు

## జగన్ పార్టీ రంగులు వేసాడు

